స్థాపితము 1928 రిజిస్టరునెం. ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 308 - :: హైదరాబాద్ సోమవారం 27-11-1961 :: - 4 పేజీలు 7 నయాపైసలు

101537

ఎన్నికలకు పి. ఎస్. పి. అయత్తత

న్యూఢిల్లీ, నవం 26

వచ్చే ఎన్నికల్లో ప్రజాసోషలిస్టుపార్టీ మొత్తం 900 అసెంబ్లీ స్థానాలకు, 125 లోకసభ స్థానాలకు పోటీ చేస్తుందని పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడు విలేఖరుల గోష్ఠిలో తెలిపారు. జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్యాల ప్రాతిపదికపైననే అందరికీ పని, అందరికీ తిండి ఎల్లరకూ విద్య, సర్వులకూ సాంఘిక భద్రత అనే తమ కార్యక్రమాన్ని జనసాగించడానికి పూనుకుంటామని ఆయన పేర్కొన్నారు.

త్వరలో ఆజాద్ కాశ్మీర్ పరిగణోద్యమం

కరాచీ, నవం 26: యావత్తు జమ్ము-కాశ్మీర్‌కూ ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వమే చట్టబద్ధమైన ప్రభుత్వమని ప్రపంచంలోని దాదాపు అన్ని దేశాలచేత పరిగణింపజేయటానికి రెండు, మూడు నెలల్లో పెద్ద ఉద్యమం ప్రారంభిస్తానని ఆజాద్ కాశ్మీర్ అధ్యక్షుడు కె. హెచ్. ఖుర్షీద్ రావల్పిండిలో ఇంటర్వ్యూలో అన్నాడు. ఈ విషయమై నిపుణులు పరిశీలిస్తున్నారనీ, తాను తొందరపడేవాణ్ణి కాదనికూడా అతడన్నాడు. దీని తర్వాత కాశ్మీర్ విముక్తి ఉద్యమం ప్రారంభింపబడగలదన్న అభిప్రాయమాతడు వెల్లడించాడు.

భద్రతా సంఘరాజ్యాలన్నింటితో యుద్ధానికి కటాంగా నిర్ణయం

ఏర్ ఫోర్స్ ఇంజనీర్ల కృషి ప్రశంస

'సువ్రత' విమానం తొలియానానికి ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, నవం 26

అధునాతన సాంకేతిక నాగరక యుగంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఇంజనీర్లు నిర్మించిన మొదటి రవాణా విమానం -ఆవ్రో 748 ఒకగొప్పవిజయమని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ అభినందించారు.

ఆవ్రో విమానం ప్రథమ యానానికి నేడు శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం జరిపారు. ఈవిమానాన్ని నిర్మించిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లోని యువక ఇంజనీర్లను సాంకేతిక నిపుణులను ఆయన అభినందిస్తూ ఈ నిర్మాణము కేవలం వారివృత్తి సంబంధమైన అంశం మాత్రమే కాదు. ఎంతో అభిమానంతో చేయవలసినకృషిఅన్నారు. వారికృషికి మేమంతా గర్విస్తున్నాం, ఇట్టి కృషి సమాదరణీయమే కాదు, స్ఫూర్తిదాయకం. కష్టాల భారాన్ని తేలికపరిచి ఏ ఇబ్బందినయినా దాటిపోగలశక్తి నివ్వగలది యిటువంటి కృషియే అని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

స్వదేశీయ ఎయిర్ మార్షల్ సువ్రత ముఖర్జీ పేరిట ఈ ఆవ్రో విమానానికి "సువ్రత" అని పేరుంచారు.

ఈ "సువ్రత" విమానం రెండు ఇంజన్లు కలది. అయితే ఒక్క ఇంజనుతోకూడా ఇది నడువకలదు. నేడు రెండు పద్ధతులా యిది ఆకాశంలో ఎగిరింది. విమానం ఎగిరి దిగివచ్చిన తరువాత ప్రధాని నెహ్రూ విమానంలోకి ఎక్కి దాని విశేషాల్ని పరిశీలించారు. హోకర్ సిడ్లీ ఏవియేషన్ లిమిటెడ్‌వారి సహకారంతో కాన్పూరులోని విమాన నిర్వహణ కేంద్రంలో దీన్ని నిర్మించారు. 414 మంది భారత ఇంజనీర్లు కలిసి రెండేళ్లలో ఈ విమానాన్ని నిర్మించగలిగారు.

ప్రధాని నెహ్రూకు ఆవ్రో విమానము నమూనా బహూకరించబడింది. రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కూడా ప్రసంగించారు.

కాన్పూరు డిపోలోనే మొదటి ఇండియన్ జెట్ ఇంజన్ కూడా తయారు చేయబడింది.

వచ్చే ఎన్నికలకు సోషలిస్టుపార్టీఅభ్యర్థులు

హైదరాబాద్, నవంబర్ 26

డిసెంబర్ 18నుండి నాలుగురోజుల పాటు బొంబాయిలో సోషలిస్టుపార్టీ కేంద్ర పార్లమెంటరీబోర్డుసమావేశమై వచ్చే జనరల్ ఎన్నికలకు లోకసభకు రాష్ట్రశాసనసభలకు తమపార్టీనుండి ఎందరు అభ్యర్థుల నిలబెట్టాలో నిర్ణయిస్తుంది.

అణ్వాయుధ ప్రయోగాలపై కృశ్చేవ్ అభిప్రాయాలు

మాస్కో, నవం 26

ఇతర అణ్వస్త్ర రాజ్యాలు కూడా తమ ప్రయోగాల్ని నిలిపివేసి నిరాయుధీకరణపై ఒక ఒప్పందాన్ని కుదుర్చుకోడానికి సంసిద్ధతను ప్రదర్శించినప్పుడు తాము అణ్వస్త్ర ప్రయోగాల్ని నిలిపివేయగలమని రష్యా ప్రధాని నికిటా కృశ్చేవ్ నిన్న ఒక పత్రికటన చేశాడు.

ప్రపంచ శాంతిమండలి అధ్యక్షుడు జాన్ బెర్నల్ విజ్ఞప్తికి జవాబుగా నికిటాకృశ్చేవ్ మీరుఎవరెవరికి విజ్ఞప్తి చేశారో ఆ రాజ్యాలన్నీ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తుంటే మా సాయుధ దళాల్ని అధునాతన స్థాయిలో ఉంచుకోడానికి మేమూ అందుకు పూనుకోక తప్పదని అన్నాడు కూడా. ఇప్పటి పరిస్థితులలో రష్యా అణ్వస్త్ర ప్రయోగాల్ని నిలిపివేస్తే రష్యారక్షణ శక్తులను రష్యా అనుబంధ రాజ్యాల రక్షణశక్తులను బలహీనపరిచినట్లేనని కూడా కృశ్చేవ్ భావిస్తున్నట్లు ఆ పత్రికటనలో ఉంది.

'ఉన్నతవిద్యాబోధనకు ఇంగ్లీషు ఒక్కటే అర్హమైనదనుకోరాదు'

-డా॥ రావాడ

(మా. వి)

హైదరాబాద్, నవం 26

"ఉన్నత విద్యను బోధించడానికి విశ్వవిద్యాలయాల్లోబోధనాభాషగా ఉండడానికి తగినది ఒక్క ఇంగ్లీషు భాషమాత్రమే కాదు. మాతృభాషలుగాని, హిందీ గాని ఉన్నత విద్యాబోధనార్హతకు పెంపొందలేదు కాబట్టి ఇంగ్లీషును విడనాడరాదని వాదించే వారంతా తాము ఉన్నత విద్యను ఇంగ్లీషుభాషద్వారా ఆర్జించినవారు కావడంవల్లనే ఇంతోమార్గం లేదన్నట్లు మాట్లాడుతారు" అని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫిజిక్స్ శాఖాధ్యక్షులు డా॥ రావాడ సత్యనారాయణ అభిప్రాయం వెల్లడించారు.

ఎంతప్రపంచభాషఅయినా ఇంగ్లీషు మనకు పరాయిభాషే నంటూ ఇంగ్లీషును విడిచి మాతృభాషలోనో జాతీయ భాషలోనో విద్య బోధించేందుకు ప్రాతిపదిక కృషి సాగించకపోతే ఎన్నాళ్ళకైనా ఇంగ్లీషు భాష మనకు విడరాని భాష అనిపిస్తూనే ఉంటుందన్నారు. అందుకనే ఉస్మానియా యూనివర్సిటీలో సైన్స్ విద్యార్థులకుకూడా తెలుగుతరగతులు ఎక్కువచేసి వారు తెలుగులో సునాయాసంగా వ్యవహరించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నామనీ యిలా చదువుకున్నవారు ముందు సైన్సు విషయాలు కూడా తెలుగులో బోధించవలసి వచ్చినవాటికి అధ్యాపకుల కొరత లేకుండా తాము నిలబడగలుగుతారనీ డా॥ రావాడ పేర్కొన్నారు.

హైస్కూలు స్థాయి వరకూ మాతృభాషలో బోధన పొందిన విద్యార్థులు కళాశాలలలోకి వచ్చి ఒక్కసారి ఇంగ్లీషు మీడియంకు అలవడజాలక ఆంగ్లభాషలో నాసిరకం స్థాయికి దిగజారడమౌతున్నదని కూడా ఆయన ప్రస్తావించారు.

హైదరాబాద్ మహిళా విద్యా సంఘ నిర్వహణలోఉన్న నారాయణగూడెం బహుళార్థసాధక కాలేజీలోన్నత పాఠశాల 88వ వార్షికోత్సవం నిన్న సాయంత్రం డా॥ రావాడ సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. పాఠశాల పాలకవర్గ కార్యదర్శి స్వాగతోపన్యాసం చేశారు. ప్రధానోపాధ్యాయిని శ్రీమతి డి. కస్తూరిప్రసాద్ నివేదిక సమర్పించారు.

డా॥ రావాడ సత్యనారాయణ తమ అధ్యక్షోపన్యాసంలో విద్యాపతులైన మహిళల ప్రత్యేక బాధ్యతల్ని వివరించారు. ప్రపంచంలో పురుషులలో భిన్నభిన్న తత్వాలవారుంటారేమోగాని మాతృమూర్తులయిన మహిళలందరి తత్వమూ ఒకటేకాబట్టి ప్రపంచయుద్ధ నివారణ కృషికి మహిళలే ఉద్యమించాలనికాలానుగుణంగా సమాజంలో తీసుకురావలసిన సాంఘిక సంప్రదాయాల మార్పులనునిర్ణయించి నూతన సమాజవ్యవస్థకు పునాదులు వేయవలసినది మహిళలేననీ విదేశాలకు సాంస్కృతిక ప్రతినిధులుగా వెళ్ళదగినవారుకూడా మహిళలేననీ కాగా విద్యావతులైన మహిళలు ఉద్యోగాల దృష్టితో నేతమవిద్యను వినియోగించు

(చివర పేజీ చూడుడు)

ప్రభుత్వ కార్మికులకు కొత్త సెలవు సౌకర్యాలు

పే కమిషన్ సిఫార్సులప్రకారం ఏర్పాటుకు ఉత్తర్వులు

న్యూఢిల్లీ, నవం 26

కైత్వేలు మినహాయించి వివిధ కేంద్రప్రభుత్వ విభాగాల్లో ఉన్న 1.75 లక్షల పారిశ్రామిక కార్మికులకు పే కమిషన్ సిఫార్సుల ప్రకారం సెలవు సౌకర్యాలు కల్పించబడ్డాయి.

ఈ సౌకర్యాల ప్రకారం మధ్య కలిపే అదివారాలు, సెలవు దినాలు లెక్కలేకుండా ఏడాదిలో 7 రోజులు కాజువల్ లీవు ఉంటుంది. పూర్తి జీతంమీద అనారోగ్యానికి సెలవు, మెడికల్ సర్టిఫికెట్ పై సగంజీతంతో సెలవు. అసాధారణ సెలవుకూడా ఉంటాయి. మహిళా కార్మికులకు 12 వారాల ప్రసూతి సెలవుమంజూరు కాగలదు. మెడికల్ సర్టిఫికెట్ చూపి సర్వీసు మొత్తంమీద 180 రోజులకు మించకుండా ఏడాది సర్వీసుకు 10 దినాల చొప్పున సగం జీతంపై సెలవు తీసుకోవచ్చు. ప్రతిఏడూ 10 దినాల వరకూ పూర్తి జీతంమీద మెడికల్ సర్టిఫికెట్ చూపి సెలవు తీసుకోవచ్చు.

కొత్త సెలవు నిబంధనల్నిగాని పాతవాటినేగాని ఎన్నుకొనే అవకాశంకూడా ఇవ్వబడింది.

స్వతంత్రపార్టీ మహాసభలు:

ఏనుగలు, ఒంటెలు, గుర్రాల వెనుక జీపులో రంగాజీ 'స్వతంత్రయాత్ర'

రైతుల్ని వర్తకుల్ని కాంగ్రెసు నాశనం చేయదలిచిందంటూ అధ్యక్షోపన్యాసం

ఆగ్రా, నవంబరు 26

స్వతంత్రపార్టీ పతాకాలు తొండాలతో పట్టుకొని రెండు ఏనుగులు ముందు నడువగా పిమ్మట 10 ఒంటెలు, ఆ వెనుక బాకా డ్రండోళ్ళ వాద్యగాళ్లు 21 గుర్రాలమీద రాగా వాటి తరువాత ఒక జీపుమీద నిలబడి ఊరేగుతూ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ప్రొ॥ ఎన్. జి. రంగా నేడు స్వతంత్రపార్టీ మహాసభా స్థలికి వచ్చారు.

ఈ ఊరేగింపులో స్వతంత్రపార్టీ కార్యక్రమాన్ని తెలియజేసే టాబ్లూస్ కూడా ఏర్పాటైంది.

ఊరేగింపు నడిచిన దారుల్లో ఝాన్సీరాణి, తిలక్, భగత్‌సింగ్, సుభాష్‌బోస్‌ల పేరిట ద్వారాలు నిర్మింపబడ్డాయి. ఊరేగింపులో పాల్గొన్న వలంటీర్లు "స్వతంత్రపార్టీ ద్వారామీధనాన్ని,భూమిని,మానాన్ని సంరక్షించుకోండి" అని నినాదాలిచ్చారు.

మొట్టమొదటనే వేలాది జనం టికెట్లులేకుండా సభాస్థలిలోకి ప్రవేశించడంతో కొంత గందరగోళం జరిగింది. చివరకు అందర్నీ ఉచితంగా లోపలికి వదిలారు.

సభాస్థలి ఆగ్రాకోటకు ఎదురుగా ఏర్పాటైంది. వేదికమీద నాయకులతో పాటుగా సినీనటుడు ప్రేంనాథ్‌కూడా ఆశీనుడయ్యాడు. ప్రార్థనలతో బహిరంగసభాకార్యక్రమంప్రారంభమైంది.

మహాసభను ప్రారంభిస్తూ రాజాజీ అనితికి అలవాలమైన కాంగ్రెసు యిప్పుడు అనేక రంగాలలో వ్యక్తి స్వాతంత్ర్యానికి కూడా ముప్పుతెస్తున్నందున దాని నెదిర్చి నిలవడానికే స్వతంత్రపార్టీ ఏర్పడిందనీ వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ చాలా స్థానాలు గెల్చుకోగలదనీ అన్నారు.

"స్వతంత్రనగర్"లో రాజాజీ నేడు పతాకావిష్కరణ కూడా జరిపారు. ఆయన పతాకాన్ని ఎగురవేయడానికి త్రాడులాగారు కాని అక్కడి ముడి విడివడక ఇబ్బంది పెట్టింది. ఒకరువెళ్ళి ఆ ముడిని వంటితో విప్పారు. ఆ సందర్భంగా ఎవరో ఫొటో తీయబోగా వలంటీర్లు అడ్డుపడడంతో కొంత ఘర్షణ జరుగవలసి వచ్చింది.

స్వాగతోపన్యాసమిస్తూ యు. పి. మాజీ మంత్రి శ్రీ ఎస్. కె. డి. పలికాల్ స్వతంత్రపార్టీ లేకమునుపు ప్రతిపక్షాలకు వేరే కార్యక్రమరంగం లేకుండా అన్నీ కాంగ్రెసుకార్యక్రమాలనే అనుసరించేవనీ స్వతంత్రపార్టీయే ప్రజలకు నూతనమైన స్పష్టమైన కార్యక్రమాన్ని చూపించగలుగుతున్నదని అన్నారు. స్వతంత్ర పార్టీ 75 శాతం రైతాంగానికి, మధ్య తరగతి వ్యాపారస్తులకు, పరిశ్రమలవారికి ప్రాతినిధ్యం వహిస్తున్నదన్నారు.

ప్రొ॥ ఎన్. జి. రంగా అధ్యక్షోపన్యాసమిస్తూ ఇప్పటి ప్రణాళికల వైఫల్యం పరిపాలనపై కాంగ్రెసు ప్రభావమూ ఇలాగే సాగితే సమాజంమీద కొత్త తరహా పాలక వర్గం అధికారం చేలాయించే రోజులు వస్తాయని హెచ్చరించారు. ఇప్పుడున్న వర్గాలు, వ్యత్యాసాలూ తొలగించడంపోయి రష్యా దేశాలలో కమ్యూనిస్టులు చేసినట్లు జవహర్లాల్ జీ నాయకత్వం చివరకు మనకొక కొత్త పాలక వర్గాన్ని తయారుచేసి పెడుతున్నదని శ్రీ రంగా పేర్కొన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ప్రత్యర్థి పార్టీ అనుకొనే కాంగ్రెసు కమ్యూనిస్టుల రాజకీయ అంగరక్షా అయిన ప్రోలిటేరియనిజం ఓవర్‌కోట్ అయిన స్టేటిజాల్ని సొంతం చేసుకోడమే స్వాతంత్ర్యానంతరం జరిగిన ఘోరం అని ఆచార్య రంగా తెలిపారు. ప్రజల స్వయం జీవనానికి మూలస్తంభాలైన రైతుల్ని వ్యాపారస్తుల్ని పూర్తిగా నాశం చేయడానికే సమష్టి వ్యవసాయాన్ని స్టేట్ ట్రేడింగ్‌ను కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నదని శ్రీ రంగా ఆరోపించారు.

దెలిగేట్ల సమావేశాలలో చర్చింపబడిన తీర్మానాలు లాంఛనప్రాయముగా నేటి బహిరంగ సభలో ప్రవేశపెట్టబడి ఆమోదింపబడిన అనంతరము స్వతంత్రపార్టీ సభలు ముగిశాయి.

గణతంత్ర పరిషత్తు, స్వతంత్ర పార్టీల లీనీకరణ వాయిదా

ఎన్నికలకు మూడు నెలల వ్యవధి మాత్రమే ఉన్నందున లీనీకరణ ఆశయాలను కొత్త చిహ్నాలను గురించి ప్రజలకు తెలియజెప్పడం సాధ్యపడదని గణతంత్ర పరిషత్తు బాయకులు భావిస్తున్న కారణాన గణతంత్ర పరిషత్తు, స్వతంత్రపార్టీల లీనీకరణ కార్యక్రమం వాయిదా వేయబడిందని నేడు డా॥ ఆర్. టి. మిశ్రా, ప్రొ॥ ఎన్. జి. రంగాలు ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించారు.

ఒరిస్సాలో గణతంత్ర పరిషత్తు చిహ్నం విల్లంబుతోనే స్వతంత్ర పార్టీని పోటీ చేయనివ్వాలని ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు పెట్టుకోలేదని. అది ఆమోదించబడితే అతర్వాత లీనీకరణ జరుగుతుంది.

లేకుంటే స్వతంత్రపార్టీ ప్రణాళికపైనే పరిషత్తు పోటీ చేసి శాసన సభలో స్వతంత్ర పార్టీలో చేరుతుందట.

ఇండియా-పాకిస్థాన్లతో సంప్రదింపులకై దక్షిణాఫ్రికాకు పిలుపు

సమితి రాజకీయ సంఘంచే మరోసారి తీర్మానం ఆమోదం

న్యూయార్క్, నవం 26

దక్షిణాఫ్రికాలోని ఇండియా పాకిస్థాన్ పౌరులపట్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వంచూపుతున్న వివక్షతను గురించిన వివాదంపై ఇండియా పాకిస్థాన్లతో సంప్రదింపులకు పూనుకోవలసిందిగా దక్షిణాఫ్రికా ప్రభుత్వాన్ని కోరుతూ అక్వరాజ్యసమితి ప్రత్యేక రాజకీయసంఘం గత రాత్రి ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈతీర్మానంపై ఓటింగ్‌సమయంలో దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌లు హాజరుకాలేదు. గత ఏప్రిల్ లోగైర్‌హాజరైయీసారి హాజరైన ఫ్రాన్స్ మాత్రం తీర్మానం ముసాయిదాకు ఏమైనా అభ్యంతరముందా అనిఅధ్యక్షుడుఅడిగినప్పటికీ నోరుమెదపలేదు.

ఇలా సంప్రదింపులకు పూనుకోవలసిందని దక్షిణాఫ్రికాను కోరుతూ సమితి రాజకీయసంఘం దాదాపు పదేళ్లనుండి ప్రతియేడూ తీర్మానాలు చేస్తూనేఉందిగాని వాటిని దక్షిణాఫ్రికా లెక్కచేయడంలేదు.

ఫెర్రో-మెంగనీస్ పరిశ్రమ

సమస్యల పరిశీలనకు ప్రత్యేక సంఘం నియామకం

న్యూఢిల్లీ, నవం 26

ఫెర్రో - మెంగనీసు పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలను పరిశీలించడానికి సంఘాన్ని నెలకొల్పడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర ఇనుము ఉక్కు వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీయస్. యన్. వాంఛూ దీనికి అధ్యక్షులు. సభ్యులు: శ్రీ బి. డి. కలేల్కర్, పారిశ్రామిక వ్యవహారాల సీనియర్ సలహాదారు, కేంద్రవాణిజ్యపరిశ్రమల మంత్రిత్వశాఖ, శ్రీ ఎ. బి. గుహ, బొగ్గుగనుల సలహాదారు, కేంద్ర గనులు, ఇంధనశాఖ, శ్రీ కె. యల్. ఘెయి, కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శి, శ్రీ జగ్‌జీత్‌సింగ్, డైరెక్టర్ (ట్రాఫిక్), రైల్వే మంత్రిత్వశాఖ, శ్రీ యం. సత్యపాల్, ప్రణాళికా రచనా సంఘం.

భారత ప్రభుత్వ ఇనుము ఉక్కు వ్యవహారాల కంట్రోలరు శ్రీ ఎ. యస్. జెనర్జీ కార్యదర్శి, ఈ సంఘ సమావేశాలకు ఎవరినయినా ప్రత్యేకంగా ఆహ్వానించే అధికారం అధ్యక్షునికి వున్నది. ఈ సంఘం 1962 ఫిబ్రవరి ఆఖరులోగా నివేదికను సమర్పిస్తుంది.

భారతీయజాలరిమృతి

పోర్చుగీస్ తుపాకి గుండుకు బలి

బొంబాయి, నవం 25

గత రాత్రి ముగ్గురు భారతీయ జాలరుల బృందం తమ బోటులో పోర్చుగల్ దీవి అంజాదేవ్ ప్రక్కగా వస్తుండగా పోర్చుగీస్‌వారు జరిపిన కాల్పులవల్ల ఒకరికి గాయాలు తగిలి చనిపోయాడు. చనిపోయిన ఈజాలరి పేరు రాజారామ్ ఆత్మరామ్ కోలేకర్.

సిగ్నల్ ఇవ్వగానే తలపడండని ప్రజలకు షోంబే ఉపదేశం

తుపాకులందరికీ లేకున్నా విషబాణాలూ బరిసెలు, గొడ్డళ్లువాడి గెలవండని సలహా

ఎలిజబెత్‌విల్, నవం 26

కటాంగాలో ప్రత్యేక అస్తిత్వానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్ని నిలిపివేయాలని భద్రతాసంఘం తీర్మానించడంతో కటాంగా అధ్యక్షుడు షోంబే భద్రతా సంఘంలోని 11 సభ్య రాజ్యాలతోనూ సంపూర్ణ యుద్ధానికి సిద్ధపడవలసిందిగా తన ప్రజల్ని హెచ్చరించాడు.

లియోపాల్డువిల్‌లోని కాంగో ప్రభుత్వం సమితి సహాయాన్ని కోరుతుందనీ సమితి ఉన్నత కార్యదర్శి భద్రతా సంఘ తీర్మానసారం మన భూభాగంమీద యుద్ధానికి వస్తాడనీ రేపో ఎల్లుండో మన బలానికి పరీక్ష రానున్నదనీ అందుకు సిద్ధపడుతాను సిగ్నల్ ఇవ్వగానే కటాంగా సమర నిపుణులు ప్రతి వీధిలో, ప్రతి సందులో ప్రతి రోడ్డులో, ప్రతి గ్రామంలో లేచి నిలిచి పోరాడాలనీ షోంబే ఉద్బోధించాడు,

షోంబే మాట్లాడిన సమావేశంలో 8 వేల మంది హాజరైనవారట.

"మీలో ప్రతివారికీ తుపాకులు, మారణాయుధాలు లేకపోవచ్చు. కాని మనకు విషంలో ముంచినవాడే మన బాణాలు మనకున్నాయి, బల్లెములు. గొడ్డళ్ళు ఉన్నాయి. మనం ప్రతిఘటిస్తాం. గెలుస్తాం. ప్రజలారా. అదను చూసి నేను సిగ్నల్ ఇస్తాను. సమరానికి ఉద్యమించండి" అని షోంబే తన ఉపన్యాసంలో అన్నాడు,

భద్రతా సంఘ తీర్మానానికి ఫ్రాన్స్, బ్రిటన్‌లు ఓటుచేయకపోవడాన్ని ప్రస్తావించి షోంబే "అక్రమం జరుగకుండా అవగలిగినవారు కూడా అవకుండా ఊరుకుంటే అక్రమానికి పూనుకున్న వారితో జమయే" అన్నాడు. షోంబే ఫ్రెంచి భాషలోను స్వాహిలిలోను కూడా ప్రసంగించాడు.

పదముగ్గురు ఇటాలియన్ వైమానికుల్ని వధించిన కాంగో తిరుగుబాటు సైనికుల్ని కిండోలో నిరాయుధం చేయాలని తలపెట్టిన సమితి యిప్పుడా అభిప్రాయాన్ని వదులుకొని వారి వధకు కారణ భూతమైన రెండు సైన్య దళాల్ని మాత్రమే తక్షణం కిండోనుండి తొలగించి వేయాలని కాంగో ప్రధానికి వ్రాసింది.

అంజదేవ్ దీవినుండి కాల్పులకు పోర్చుగల్ రక్షణశాఖ సమర్థన

లిస్బన్, నవం 26

గోవాకు 8 మైళ్ల దూరాన తమ పాలనలోవున్న అంజదేవ్ దీవిమీదికి నవంబరు 24, 25 మధ్యరాత్రి అనేక నౌకలు రావడం ప్రారంభించాయనీ ముందుగా హెచ్చరించి దీవి రక్షణకై తగుజాగ్రత్తలు గైకొని ఆ నౌకల్ని తరిమివేయడం జరిగిందనీ నేడుల్బన్ నుండి పోర్చుగల్ రక్షణశాఖ ఒక ప్రకటన చేసింది. బహుశా యీ సందర్భంగా ఏదైనా ఒక నౌకకు దెబ్బ తగిలిందేమో తెలియదు అని కూడా ఆ ప్రకటనలో వుంది.

నవంబర్ 17న అంజదేవ్ సమీపంగా కొచ్చిన్ పైపుపోతున్న సబర్మతి నౌకపై కాల్పులు జరిగాయన్న ప్రధాని నెహ్రూ ప్రకటననుకూడా ప్రస్తావించి పోర్చుగల్ రక్షణ శాఖ అడిగినా తెలుపకుండా మా సముద్ర జలాలలో ఏదో నౌక పయనించడం నిజంగా కయ్యానికి కాలు దువ్వడమే వన్నది. నవంబరు 25న అంజదేవ్ మీదికి ఏదో దాడి జరుగుతుందని తమ ప్రభుత్వానికి కొన్నాళ్ళ క్రితం సమాచారమందినట్లుకూడా పోర్చుగల్ రక్షణశాఖ ప్రకటించింది.

అణ్వాయుధ పరీక్షల నిలిపివేత

బర్మా-జపాన్‌లు ఐక్యంగా కృషి చేయాలని యును

రంగూన్, నవం 26

అగ్రరాజ్యాలు అణ్వాయుధ పరీక్షలు ఆపి నిరాయుధీకరణకు కృషి చేసేలా చేయడానికి జపాన్ సహకారం గూడా అవసరమని జపాన్ యిట్టి ప్రయత్నంలో తోడ్పడాలని బర్మా ప్రధాని యును కోరారు.

మన జీవితాలరోజూ భయం అందోళన వెన్నాడుతున్న పని జపాన్ బర్మాలు అణు పరీక్షల ఆపింప చేయడంలో ఐక్యంగాకృషిచేయాలని తమ దేశాన్ని సందర్శిస్తున్న జపాన్ప్రధాని గౌరవార్థం ఇచ్చిన విందులో బర్మా ప్రధాని యును కోరారు.

రాజస్థాన్, అస్సాం జాబితాల స్థిరీకరణ

న్యూఢిల్లీ, నవం 26

కాంగ్రెసు కేంద్ర ఎన్నికల కమిటీ యీవేళటి సమావేశంలో రాజస్థాన్ అభ్యర్థుల జాబితాను చాలవరకు ఆమోదించింది. రేపటి సమావేశంలో పూర్తి జాబితా ఆమోదింపబడగలదు.

రాజస్థాన్ నుండి లోకసభకు కేంద్ర మంత్రులు రాజబహద్దర్ డా॥ మాలి, ఎస్, కె. డేలు అభ్యర్థులుగా ఎంపికయ్యారు. (శ్రీ మాలి, డేలు ప్రస్తుతం రాజ్యసభ సభ్యులు.) రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియా తదితర మంత్రులకు కూడా టిక్కెట్లివ్వబడ్డాయి.

నిన్న, నేడు జరిగిన సమావేశాల్లో కేంద్ర ఎన్నికల కమిటీ అస్సాం అభ్యర్థుల జాబితానుకూడా స్థిరపరిచింది. అస్సాంలోని 105 సీట్లలో 101 సీట్లకు పోటీ చేస్తున్న కాంగ్రెసు ఇప్పుడు 74 గురు అభ్యర్థుల్నే నిర్ణయించి మిగిలినవారిని నిర్ణయించే అధికారము ఇందిరాగాంధి. లాల్ బహద్దర్‌శాస్త్రి గల ఉప సంఘానికి వదిలింది. ఈఉపసంఘ నిర్ణయాలు రేపుగాని వెల్లడికావని తెలుస్తున్నది. అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బి. పి. చాలిహా. 8 మంది ఇతర మంత్రులు, ముగ్గురు డిప్యూటీ మంత్రులుకూడా ఎన్నికైన జాబితాలో ఉన్నారు.

డిగాల్ - మాక్మిలన్ సంప్రదింపులు

లండన్, నవం 26

బెర్లిన్ తదితర ప్రపంచ సమస్యలపై బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్‌తో సంప్రదింపులుజరిపి ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ నేడు బయలుదేరి ప్యారిస్ చేరుకున్నాడు.

డిగాల్ ఆగమనం, పిడ్కోలు సందర్భాలలో తీవ్రమైన బందోబస్తు జరిగింది, ప్లాష్‌ఫోటోలు తీయడం నిషేధించబడింది కూడా.

మాడల్ ఆక్ట్రాయి షెడ్యూలు

హైదరాబాదు, నవంబరు 25

దళవారీగా వైనా మాడల్ ఆక్ట్రాయి షెడ్యూలును ప్రవేశపెట్టవలసిందిగా రాష్ట్రప్రభుత్వం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌కు సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఎవరైనా కార్పొరేటర్

చనిపోతే సంతాప సూచకంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాల్ని మూసివేయవలదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఆదేశించింది.

ఆంధ్రసాంస్కృతికసంస్థలకు కేంద్ర గ్రాంటులు

1960 — 62 సంవత్సరాలలో రు. 1,40,385

న్యూఢిల్లీ, నవం 25

ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు పదిహేను సాంస్కృతిక సంస్థలకు కేంద్ర శాస్త్ర పరిశోధనల, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ 1960 - 62వ సంవత్సరాలలో రు. 1,40,385 లగ్రాంటు లిచ్చింది.

శ్రీ రామం, శ్రీ విఠల్‌రావు అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకముగా సమాధానం చెబుతూ కేంద్ర రాష్ట్ర పరిశోధనల సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ పైవిషయం తెలియజేశారు.

1960-61లో క్రింది సాంస్కృతిక సంస్థలకు వాటిపేరుగా పేర్కొన్న మొత్తాలు గ్రాంటులుగా యిచ్చారు.

దైరతుల్ - మారిఫ్ - ఇల్ - ఉస్మానియా, హైదరాబాదు, రు. 40,000 ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైదరాబాదు- రు. 25 వేలు, రామకృష్ణ మిషన్ ఆశ్రమం, విశాఖపట్టణము- రు. 25,000, శ్రీ రామవిలాస సభ చిత్తూరు రు. 15000, అబుల్‌కలామ్ ఆజాద్ ప్రాచ్యభాషా పరిశోధనా సంస్థ రు. 10,000 న్యూ పూర్ణానందప్రమటిక్ థియేటర్ (సురభి), హైదరాబాదు. రు. 7,500, ఇస్లాం సాంస్కృతిక మండలి, హైదరాబాదు- రూ. 5,000, నరసపూర్ మహిళా సంఘం నరసపూర్ రు. 8,000, ఇదారా- ఎ. అల్దీయల్ ఉర్దూ, ఖైరతాబాదు. హైదరాబాదు- రు. 2,500, భరత నాట్య అకాడెమి, హైదరాబాదు- రు. 1,000.

1961-62లో క్రింది సంస్థలకు వాటిపేరుగా పేర్కొన్న మొత్తాలను గ్రాంటుగా ఇచ్చారు. ఇస్లాము సాంస్కృతిక మండలి, హైదరాబాదు- రు. 6,000, ఆంధ్ర సాహిత్యపరిషత్తు, కాకినాడ రు. 2,625, ఇస్లాం ప్రచురణలసంఘం, హైదరాబాదు- రు. 2,660, నయిదీయా గ్రంథాలయ సంఘం, హైదరాబాదు- రు. 700, ఆంధ్రచారిత్రక పరిశోధన సంఘం, రాజమండ్రి, రు. 600.

ట్రుక్కు ప్రేలి 5గురి మృతి

అహ్మదాబాద్, నవం 26

దాదాపు వంద బస్తాల ప్రేలుడు భస్మాన్ని తీసుకువెళ్ళుతున్న ఒక మోటారు ట్రుక్కు నిన్న తెల్లవారుజామున ప్రమాదంలో ఒక క్లీనరు, నల్గురు దొంగలు చనిపోయారు. డ్రయివరూ, మరో యిద్దరూ గాయపడ్డారు.

ప్రేలుడు భస్మం బస్తాలతో బొంబాయినుండి దంతివాడకు ప్రయాణ దేస్తున్న ట్రుక్కు భండు అను గ్రామానికి లైట్లు తెరిపోయి నందున ప్రయాణానికి అనుకూలము కాక, డ్రయివరుచే రోడ్డుప్రక్కకు నిలిపివేయబడింది. ఆ రాత్రి ఆ ట్రుక్కులో వస్తువుల్ని సంగ్ర

విన్నాణానికీ, వినియోగానికీ వినుతికెక్కిన మన చేతి తయారీ వస్తువులు

సామాన్యుల జీవితాన్ని సౌందర్యమయంచేసే పరిశ్రమ

భారతదేశంలో చేతివృత్తుల పేరు ప్రతిష్ఠలు యీనాటివి కావు. పురాతన కాలంనుంచి పేరెన్నికగన్న యీ వృత్తులు మనపూర్వ చరిత్రకు ఆధునాతన చరిత్రకు నేతువు వంటివి. పురావస్తుశాఖవారు త్రవ్వి వెలికి తీసిన చేతితయారీ వస్తువుల పని నాణ్యతను బట్టి చరిత్రకారులు ఆయా నాగరికతలు ఏయే కాలాలలో వెలిశాయో నిర్ధారణచేస్తూ వచ్చారు. భారతదేశంలో ఎంతో పనితనం ఉట్టిపడేచేతితయారీ వస్తువులు అతిపురాతన కాలంనాటివి లభించాయి. ప్రపంచంలో కెల్లా ఉత్తమశ్రేణి శిల్పం యీ చేతి తయారీ వస్తువులలో ప్రస్ఫుటితం అవుతుంది. మనచేతివృత్తి పనివారు ఉత్పత్తిచేసే వస్తువులు ఆటు అందాల బరిణెలే కాక ఇటు వాడుకకుకూడా ఎంతో అనువైనవి. చరిత్రలో ఇంచుమించు అన్ని కాలాలలో ఇవి సుదూర దేశాలకు ఎగుమతి అవుతూ ఎంతో ద్రవ్యాన్ని ఆర్జించిపెట్టేవి. వ్యాపారస్థులు యీ సరుకులను ఎగుమతి చేయని దేశం అంటూ ప్రపంచంలో లేదు. ప్రజల అనురాగానికీ ఆదరానికీ పాత్రమైన మన చేతివృత్తుల పరిశ్రమ యెన్నో ప్రతిబంధకాలకు లోనైనప్పటికీ నేటికీ దేశంలో ఎంతోమంది కార్మికులకు కూడు పెడుతోంది. మరే పరిశ్రమలోను ఇంతమంది కార్మికులు పని చేయడంలేదు. దేశంలో యీనాడు 10 లక్షలమంది కార్మికులు అందాలు చిందే చేతివృత్తులను తయారు చేస్తున్నారు. ఇవి స్వదేశంలో వాడకానికే కాక విదేశాలకుకూడా సరఫరా అవుతున్నాయి. బెండు, కెల్లు, సీసం మొదలు గంధపు చెక్క, దంతం, వెండి బంగారాలవరకు రకరకాల ముడిసరుకును ఓర్పుతో సాటిలేని హస్తకౌశలంతో వీరు తీర్చిదిద్ది కలబలమైన రమణీయకతను సృష్టించి, దేశములో పేదసాదల మొదలు కుబేరుల వరకు అందరిజీవితాలను తమ కమనీయ వస్తువులతో అలరించి సౌభాగ్యవంతం చేస్తున్నారు.

మన నిత్య జీవితంలో ఆనాదినుంచి చేతివృత్తులు అంతర్భాగమైపోయాయి. మన గ్రామ సమాజంలో చేతివృత్తి పనివారికి ఎంతో ప్రతిపత్తి ఉండేది. "కళ కోసమే కళ" అనే భావం మనకు విజాతీయమైనదిగా కన్పిస్తుంది. కేవలముగా సౌందర్య పిపాసను తీర్చడానికి యేవస్తువూ మనవారు తయారు చేయలేదు. ఉపయోగానికి అనువుగాను, రమణీయంగానూకూడా ఉండేట్టు మనవారు చేతి వస్తువులు తయారు చేస్తూ వచ్చారు. మామూలుగా రోజూ వాడుకునే నీటి కుండలు, మోటు రకము చాపలూ చివరకు వీటిలోకూడా శిల్ప విన్నాణం గోదరం అయేది. విశాలమైన దృక్పథం, విస్తృతమైన అభిరుచులు కలవు. మన చేతివృత్తి పనివారు పరిస్థితులలో వచ్చే పరిణామాలకు అనుగుణంగా మారుతూ, ఆయా దేశ కాలాలకు అనువైన వస్తువులను తయారు చేస్తూ వచ్చారు.

ఆధునిక జీవన పరిస్థితులకు అనువైన క్రొత్త ఆకృతులు, పోకడలను చేతి తయారు వస్తువులలో వారి శిల్పములో ప్రవేశపెట్టవలసి ఉంటుంది. నున్నితమైన వర్ణ సమ్మేళనం గీతలు, గీతలలో కనులకింపుగా మార్పులు, మృణ్మయ పాత్రలపై కొంగ్రొత్త డిజైన్లు అవలంబించి, మన చేతివృత్తి పనివారు నేటి పరిస్థితులకు తగినట్లు తమ విధానాలను మార్చుకుంటున్నారు. మన కళ్ళముందే ఒక అద్భుతమైన పరిణామం చేతి వృత్తులలో గోచరం అవుతోంది. తమ ప్రాతిపదిక లక్షణాలను కోల్పోకుండానే మన చేతి వృత్తులు అలతి అలతి మార్పులను సంతరించుకొని అనువైన కొత్త మెరుగులు తెచ్చుకుంటున్నాయి. రూపులో, రంగులలో ప్రవేశపెట్టిన యీ సౌష్ఠవాల వల్ల మన చేతివృత్తులు అమాంతము ఎద్దుబండి యుగంలోంచి జెట్ విమానపు యుగంలోకి దూసుకు వచ్చాయి.

అయితే కొన్ని చేతి తయారీ వస్తువులు ఉద్దేశించిన ఉపయోగానికి యీనాడు వినియోగం రావటములేని మాట వాస్తవమే. ఇత్తడి నీటి కుండలు, టేబుల్ లాంపులుగాను లోగడ వాడుతూవచ్చిన వస్త్రాలు యీనాడు కట్టెస్లుగాను, నీటి బొక్కెనలు పూలఅజ్జులుగాను కొండొకచోట వినియోగం అవుతున్నాయి. రు. 100 కోట్లు పైచిలుకు విలువగల చేతి తయారీ వస్తువులు రకరకాలవి దేశంలో యీనాడు తయారు అవుతున్నాయి. ఇందులో సుమారు రు. 10 కోట్లు విలువచేసేవి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మిగతా సరుకు స్వదేశంలోనే ఖర్చు అయిపోతోంది. విన్నాణంతో కూడిన వింతవస్తువుల కోసం దేశదేశాలవెంకే విదేశీయులకు, శ్రీమంతులైన స్వదేశీయులకు మాత్రమే మన చేతి తయారు వస్తువులు ఉద్దేశించబడ్డాయనే వితండ వాదం ఎంత సత్యదూరమో దీనినిబట్టి స్పష్టం అవుతున్నది. చేతి తయారీ వస్తువులు యీనాడు ఇంటింటా తొంగి చూస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతముల మధ్య ఇవి రమణీయమైన స్నేహబంధం కల్పించి, దేశ సమైక్యతకే పోటీ చేస్తున్నాయి,

అఖిలభారత చేతివృత్తుల బోర్డు

భారతదేశంలోని చేతితయారీ వస్తు పరిశ్రమలలో దేశంలోని యితర పరిశ్రమలలోకంటె ఎక్కువ మంది కార్మికులు పని చేస్తున్నారు. వారు సాలీనా రు. 100 కోట్ల పైగా విలువగల సరుకులను తయారు చేస్తున్నారు. ఈ మొత్తం నాలుగేళ్ళనాటి ఉత్పత్తి. మొత్తం విలువకంటె 10 శాతము ఎక్కువ. క్షీణిస్తున్న పరిశ్రమను పునరుద్ధరించి అభివృద్ధి చేయడానికి యీ బోర్డు చేస్తున్న ప్రశంసనీయ కృషికి పై వివరాలు నిదర్శనాలు.

చేతి వృత్తుల అభివృద్ధికి అడ్డు తగులుతున్న సమస్యలను పరిశీలించడానికి, ఆ సమస్యల పరిష్కారము గురించి ప్రభుత్వానికి సూచనలు చేయడానికి, ఉత్పత్తి విధానాలను మెరుగుపరచడానికి, స్వదేశంలోనూ, విదేశాలలోనూ చేతయారీ వస్తువులకు మార్కెటింగు సౌకర్యాలు కల్పించడానికీ యీ బోర్డు 1952 లో నెలకొల్పారు. చేతి వృత్తుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయివేటు సంస్థలకూ యిచ్చే గ్రాంట్లు, ఋణాల విషయంలో సలహా యివ్వడంకూడా యీ బోర్డుయొక్క బాధ్యతే. ఈ బోర్డు కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖలో ఒక భాగం. ఈ బోర్డుయొక్క ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు సంధాన కర్తగా వుంటారు.

చేతి వృత్తుల పరిశ్రమ రాజులు, రాజ వంశీయులు పోషణమీదే ఆధారపడివుండేది. వారు పడిపోయిన తర్వాత యీ పరిశ్రమకూడా క్షీణించసాగింది. ఫలితంగా ఆ పరిశ్రమలోనివారు యంత్రాలద్వారా ఉత్పత్తి అయిన వస్తువులతో పోటీ చేయలేకపోయారు. భారతదేశానికి సాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వము యీ పరిశ్రమ ప్రాముఖ్యాన్ని గుర్తించి, దాని పునరుద్ధరణ అత్యవసరమన్న నిర్ణయానికొచ్చింది.

ముడిసరుకుల కొరతే యీ పరిశ్రమ ఎదుర్కొనే ముఖ్య సమస్య. దంతము, రాగి, తుత్తునాగం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఇదే ఎక్కువ కొరతగా వున్నాయి. వాటి వాడుక ఎక్కువగా వుండే రాష్ట్రాలకు తక్కువ వాడుక చేసే రాష్ట్రాల నుంచి ముడి సరుకులను ఆరఫరా చేయడానికి యీ బోర్డు సరాష్ట్రాలను ఒప్పించింది. ఎగుమతి వ్యాపారులకూ, ఉత్పత్తిదారులకూ సహాయం చేయబడుతుంది.

మైసూరు రాష్ట్రంలోని మంచి గంధపు మ్రానులు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎర్రకలప, కాశ్మీరునుంచి ఎర్రకోల మొదలైనవి యితర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. సాపు చేసిన కర్ర లభ్యంకావడం మరొక సమస్య. ఈ బోర్డు కర్రను సాపుచేసే కేంద్రాలు నెలకొల్పి వృత్తి పనివారికి సరఫరా చేయడానికి కృషి చేస్తున్నది. పంజాబులోని హోషియార్‌పూర్‌లో అట్టి కేంద్రం నెలకొల్పారు. ఉత్తరప్రదేశ్‌లోని సాహారన్‌పూర్, కేరళలో అట్టికేంద్రాలు త్వరలో నెలకొల్పుతారు.

నూలుకు కరువేయడం మరొక సమస్య. కాశ్మీరులో ఉమ్మడి రంగుల పూలజల్లుగాను, నీటి బొక్కెనలు పూలఅజ్జులుగాను కొండొకచోట వినియోగం అవుతున్నాయి. రు. 100 కోట్లు పైచిలుకు విలువగల చేతి తయారీ వస్తువులు రకరకాలవి దేశంలో యీనాడు తయారు అవుతున్నాయి. ఇందులో సుమారు రు. 10 కోట్లు విలువచేసేవి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. మిగతా సరుకు స్వదేశంలోనే ఖర్చు అయిపోతోంది. విన్నాణంతో కూడిన వింతవస్తువుల కోసం దేశదేశాలవెంకే విదేశీయులకు, శ్రీమంతులైన స్వదేశీయులకు మాత్రమే మన చేతి తయారు వస్తువులు ఉద్దేశించబడ్డాయనే వితండ వాదం ఎంత సత్యదూరమో దీనినిబట్టి స్పష్టం అవుతున్నది. చేతి తయారీ వస్తువులు యీనాడు ఇంటింటా తొంగి చూస్తున్నాయి. దేశంలోని వివిధ ప్రాంతముల మధ్య ఇవి రమణీయమైన స్నేహబంధం కల్పించి, దేశ సమైక్యతకే పోటీ చేస్తున్నాయి,

ఆదిమ జాతి వారికి రాజ్యాంగ రక్షణలు

షెడ్యూల్డు ప్రాంతాలు, షెడ్యూల్డు జాతుల కమిషను నివేదిక వివరాలు

న్యూఢిల్లీ, నవం 26

ఆదిమ జాతుల శ్రేయస్సు కోసం రాజ్యాంగంలో కల్పించిన రక్షణలు తగినంత విస్తృతమైనవిగాలేవని భావించడానికి వీలు లేదనీ, కాని యీ రక్షణలే సక్రమంగా అమలు జరుగుతాయనే ఆశ విఫలమైందనీ, షెడ్యూల్డు ప్రాంతాలు, షెడ్యూల్డు జాతుల కమిషను ఏకగ్రీవంగా తయారు చేసిన నివేదికలో పేర్కొనబడింది.

ఇందుకు రాజ్యాంగంలోని లోపం ఏదీ కారణంకాదనీ ఇది కేవలం దానిని అమలు జరపడంలో వచ్చిన లోపమేననీ, కమిషన్ పేర్కొన్నది. కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి లోకసభలో యీమధ్య 499 పుటలతోకూడిన కమిషను యీ నివేదికను సమర్పించారు. కమిషనుకు శ్రీ యు. ఎస్. ఢేబర్ నాయకత్వము వహించారు.

5వ షెడ్యూల్డులోని నిబంధనలను చర్చించి యీ నిబంధనలు సంతృప్తికరంగానే ఉన్నాయనీ అయితే యీ షెడ్యూల్డులోని ముఖ్యలోపం రాష్ట్ర ప్రభుత్వాల విధులను తగినంత స్పష్టముగా నిర్వచించకపోవడమేననీ కమిషను భావించింది. తత్ఫలితంగా యీ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వాలూ శాసనాలనూ నిబంధనలనూ తయారు చేయడానికి తమకుగల అధికారాలను పూర్తిగా గ్రహించలేకపోయాయనీ ఆదిమజాతుల శ్రేయసంరక్షణ వారి అభివృద్ధి కార్యక్రమంలో యీ అధికారాలకుగల ప్రాముఖ్యాన్ని అవిగుర్తించలేకపోయాయనీ కమిషను వ్రాసింది.

ఆదిమ జాతుల సలహా మండలి

ఆదిమ జాతుల సలహా మండలులు సంతృప్తికరంగా పనిచేయడంలేదని, యీ సలహా మండలులను తగినంతగా సద్వినియోగ పరుచుకోవటం జరగలేదనీ కమిషను అభిప్రాయపడింది. అన్ని రాష్ట్రాలలోను కేంద్రపాలిత ప్రాంతాలలోను ఆదిమజాతుల సలహా మండలులు ఏర్పాటు కావాలనీ, ఆదిమజాతి ప్రాంతాలకు సంబంధించిన వ్యవహారాలను సమీక్షించి సలహా ఇవ్వడానికి యీ మండలులకు అధికారాలు ఇవ్వాలనీ కమిషను సిఫార్సు చేసింది. ఆదిమజాతులవారికి భూమిపై గల హక్కులు సంరక్షణ, వడ్డీవ్యాపారస్తులు వారిని పీల్చి పిప్పిచేయకుండా కాపాడడంకోసమూ చేయవలసిన శాసనాల విషయంలో యిది ముఖ్యంగా నర్తిస్తుందని కమిషను పేర్కొన్నది. ఆదిమ జాతుల సమిత్తం తృతీయ ప్రణాళికలో ఇంకా ఎక్కువ డబ్బు కేటాయింపు కావాలని కమిషను సూచించింది. క్రొన్ని అభివృద్ధి పథకాలపై ముఖ్యముగా దృష్టిని కేంద్రీకరించాలని, ప్రస్తుత ప్రణాళికలో ఆదిమ జాతుల సంక్షేమం నిమిత్తం కేటాయించిన రు. 60 కోట్లు కాక, ఆ రాష్ట్రాలకు మరో రు. 50 కోట్లు కేటాయించాలని కమిషను సిఫారసు చేసింది.

షెడ్యూల్డు ప్రాంతాలు

కమిషను సందర్శించిన అన్ని రాష్ట్రాలలోనూ కేంద్ర పాలిత ప్రాంతాలలోను మరికొన్ని ప్రాంతములను షెడ్యూల్డు ప్రాంతాలుగా ప్రకటించాలని కోరడం జరిగిందనీ, ఏ స్థలాన్ని అయినా షెడ్యూల్డు ప్రాంతంగా ప్రకటించే ముందు నాలుగు విషయాలను పరిశీలించవలసి ఉంటుందనీ కమిషను సూచించింది. ఆ విషయాలు ఇవి:- 1. జనాభాలో ఆదిమజాతి ప్రజలు అధికసంఖ్యాకులుగా ఉన్నారా? లేదా? అన్నది. 2. ఆ ప్రాంతం తగినంత పెద్దదిగా ఏక మండలంగా వుందా? లేదా? అన్నది. 3. ఆ ప్రాంతం వెనుకబడి ఉన్నదా? లేదా? అన్నది. 4. ప్రజల ఆర్థిక ప్రమాణాలలో తీవ్రమైన వ్యత్యాసం ఉన్నదా? లేదా? అన్నది.

ఐదవ షెడ్యూల్డు ప్రయోజనాలను కేంద్ర పాలిత ప్రాంతాలకుకూడా విస్తరింపచేయాలని కమిషను సిఫారసు చేసింది. షెడ్యూల్డు ప్రాంతాలలో చేర్చవలసిందని సూచించిన అదనపు ప్రాంతాల విస్తీర్ణం సుమారు 58,897 చదరపు మైళ్ళు. ఆ ప్రాంతములోని ఆదిమ జాతుల జనాభా సుమారు 45,00,000. పై విషయాలను దృష్టిలో పెట్టుకునే యీ ప్రాంతాలను షెడ్యూల్డు ప్రాంతాలలో చేర్చాలని చాలవరకు సూచించడం జరిగినట్లు కమిషను పేర్కొన్నది.

రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత ప్రణాళికాబద్ధంగా ప్రగతిని సాధించాలనే సూత్రాన్ని సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పాలనే లక్ష్యాన్ని ఆమోదించడం జరిగింది. ఈ దృష్ట్యా కమిషను షెడ్యూల్డులో ఆయా ప్రాంతములను చేర్చే విషయంలో ఒక ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని సూచించింది. ఈ ప్రత్యామ్నాయ కార్యక్రమంలో షెడ్యూల్డు జాతుల సమస్యను రెండు భాగాలుగా విడగొట్టడం జరిగింది. అవి:-షెడ్యూల్డు జాతుల రక్షణ, అభివృద్ధి నిమిత్తం ఒక నిర్ణీతమైన వ్యవధిలోగా కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు అమలు జరపాలనీ, కొన్ని లక్ష్యాలను సాధించాలనీ కమిషను సూచించింది. షెడ్యూల్డు జాతుల సంరక్షణ విషయములో యీ క్రింది అంశాలు అంశాలపై అవసరమైన విధంగా శాసనాలు, నిబంధనలు ఉత్తర్వులు చేయాలని కమిషను సూచించింది. ఆ అంశాలు ఇవి:- 1. భూమి కేటాయింపు, భూమి సేకరణతోసహా భూమిపై వారికిగల హక్కులను సంరక్షించడం. 2. సాగు, తోటల పెంపకం నిమిత్తం భూములు మంజూరు, అటవీ కార్యకలాపాలలో పాల్గొనే హక్కు, పశువులను మేపుకునే హక్కులతో సహా అడవులలో షెడ్యూల్డు జాతుల హక్కుల సంరక్షణ. 3. పాత అప్పులను తగ్గించివేయడం, ఇతర రక్షా చరిసర సౌకర్యాలు ఇలాంటివి ఏర్పాటు చేసి వడ్డీ వ్యాపారస్తుల పిడికిలినుండి వారిని సంరక్షించడం. 4. వారి జీవన విధానాన్ని కాపాడడం, ఈ కార్యక్రమం అమలు జరిగితే సమీకరణ త్వరితగతిని పూర్తవుతుంది. షెడ్యూలులోంచి ఆయా ప్రాంతాలను త్వరత్వరగా తొలగించడానికి వీలుపడుతుంది. ఈ ప్రత్యేక సదుపాయాలు కల్పించాలనే కోర్కెలు చెరగకుండా చూడడానికి వీలు అవుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన శాసనాలు వెంటనే అమలుజరపాలని సిఫార్సు చేయబడింది.

ప్రత్యేక శాఖ

కేంద్ర దేశీయాంగ మంత్రిత్వ శాఖలో షెడ్యూల్డు జాతులకోసమని విడిగా ఒక డిపార్టుమెంటు ఏర్పాటు చేయాలని కమిషను సూచించింది. రాజ్యాంగరీత్యా కేంద్ర ప్రభుత్వానికి సంక్రమించే విధులను యీ డిపార్టుమెంటు చూస్తూ ఉండాలి. సర్వే, పరిశోధన, సమన్వయం, మదింపు వ్యవస్థకు సంబంధించి రాష్ట్రాల పరిపాలనా, సాంకేతిక, ఆర్థిక సంబంధమైన అవసరాలను యీ డిపార్టుమెంటు చూస్తూ ఉండాలి.

ప్రత్యేకంగా ఆదిమజాతి సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించడానికి కేంద్ర దేశీయ వ్యవహారాల మంత్రి క్రింద 10 ఏళ్ళపాటు విడిగా ఒక మంత్రి ఉంటూ ఉండాలి. అంతేకాక, కేంద్ర ఆదిమజాతి సంక్షేమ సలహా మండలి ఇప్పటికన్నా సమర్థముగా పని చేయడానికి వీల్లు కల్పించాలి.

రాష్ట్ర, జిల్లా, క్షేత్ర స్థాయిలో పరిపాలన పునర్వ్యవస్థీకరించాలని కమిషను సూచించింది. 10 లక్షలకు పైగా ఆదిమజాతి ప్రజలుఉన్న ప్రాంతాలు, అంతకు తక్కువగా ఆదిమజాతి ప్రజలుఉన్న ప్రాంతాలు ఇలా రెండు తరహాలుగా కమిషను రాష్ట్రాలను విభజించింది. మొదటి తరహా రాష్ట్రాలలో ఆదిమజాతుల సంక్షేమానికి సంబంధించిన వ్యవహారాలను చూడడానికి ఒక ప్రత్యేక మంత్రి క్రింద ఒక ప్రత్యేక డిపార్టుమెంటు ఏర్పాటు చేయాలని కమిషను సూచించింది. ఆ ప్రత్యేక మంత్రి విధిగా ఒక ఆదిమజాతి వ్యక్తే అయి ఉండ నవసరం లేదు. జిల్లా స్థాయిలో ఆదిమజాతి ప్రాంతాల అభివృద్ధి కార్యకలాపాలను కలెక్టరు పర్యవేక్షిస్తూ ఉండాలని కమిషను సిఫారసు చేసింది. కేంద్ర స్థాయిలో జాతి అభివృద్ధి బ్లాకుల పద్ధతిలో వ్యవస్థను ఏర్పాటు చేయాలనీ, యీ వ్యవస్థ కలెక్టరు పర్యవేక్షణలో పని చేయాలని సిఫార్సు చేయబడింది.

ఆదిమజాతి అభివృద్ధి బ్లాకులు

అభివృద్ధి విషయంలో షెడ్యూల్డు ప్రాంతాలకు షెడ్యూల్డులో లేని ప్రాంతాలకు విభేదం చేయకూడదని కమిషను సిఫార్సు చేసింది. ప్రస్తుతపు షెడ్యూల్డు ప్రాంతాలతోసహా అన్ని ఆదిమజాతి ప్రాంతాలను ఆదిమజాతి అభివృద్ధి బ్లాకులక్రింద అనువైన విధముగా వర్గీకరించి తీవ్రతర అభివృద్ధి పథకంక్రిందకు ఆదిమజాతి జనాభాలో అధికభాగం వచ్చేట్టు చూడాలని కమిషను సూచించింది. ఈ బ్లాకులలో ప్రభుత్వం ఆర్థికాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్లపై దృష్టి కేంద్రీకరించాలి. ఆదిమజాతి అభివృద్ధి బ్లాకులకు నిర్ణీతమైన లక్ష్యాలను యేర్పాటు చేయాలి. నాల్గవ ప్రణాళిక ప్రారంభంలో పొరుగు ప్రజలు ఏ స్థితికి వచ్చిరో కనీసం ఆ స్థితికి అయినా, ఆ బ్లాకులక్రిందఉన్న ప్రాంతాలలోని ఆదిమజాతి ప్రజలు నాలుగో ప్రణాళిక అంతంనాటికి వచ్చేటట్టు చూడాలని స్థూలంగా ఒక లక్ష్యం నిర్దేశించాలి.

షెడ్యూల్డు కులాల కమిషన్

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులకు కలిపి ఒక కమిషనర్ను కాక షెడ్యూల్డు జాతులకు విడిగా ఒక కమిషనర్ను ఏర్పాటు చేయాలని కమిషను అభిప్రాయపడింది. కమిషనరు ఉద్యోగానికి ఎన్నో గురుతరమైన బాధ్యతలు ఉంటాయి గనుక, ఆ ఉద్యోగానికి పలుకుబడి సత్తాఉన్న వ్యక్తులు వచ్చేట్టు దానికి తగినంత హోదా ప్రతిపత్తి కల్పించాలని సూచించబడింది. షెడ్యూల్డు జాతుల కమిషనరు నివేదికకు లోకసభ పబ్లిక్ అకౌంట్సుకమిటి అంచనాల సంఘం వేదికలతో సమానమైన ప్రతిపత్తిని ఇవ్వాలని కమిషను సిఫార్సు చేసింది.

ఆదిమజాతివారి రుణగ్రస్తవారిపై దేశంలో పరిశ్రమాభివృద్ధి ప్రభావం

శేంద్రాన్ని ఈ బోర్డు నెలకొల్పింది. తివాచీ పరిశ్రమ, అల్లిక పరిశ్రమలున్న చోట్ల మరికొన్ని కేంద్రాలను నెలకొల్పుతారు. సమ్మరి పరిశ్రమకు అవసరమైన బట్టీలనుకూడా నెలకొల్పవలసి వున్నది. ఈ సందర్భంగా కలకత్తాలో జర్మన్ ప్రవీణుని సహాయముతో పరిశోధనలు జరిగాయి. ఆ ప్రవీణుని సహాయంతో తయారు చేయబడిన వస్తువులు న్యూఢిల్లీ, కలకత్తాలలో ప్రదర్శించబడ్డాయి. ఇప్పుడు అట్టి ప్రదర్శనలు దేశవ్యాప్తంగా నిర్వహించబడనున్నవి.

ఆటబొమ్మలు, ఆటవస్తువులపరిశ్రమ ఒక ఫ్రెంచి ప్రవీణుని సహాయంతో విశేషాభివృద్ధిని సాధించింది. మన దేశంలో తయారీ బొమ్మలు ముఖాలు సరిగా లేనందున, అవయవాలు సరిగా పెట్టకపోయినందున మన బొమ్మలు అమ్ముకం విదేశాలలో దెబ్బతిన్నది. ఇప్పుడు ఆ లోపం సరిదిద్దబడింది. మన దేశానికి వచ్చే అనేకమంది విదేశయాత్రికులు ఈ బొమ్మలనుకొని మనకు విదేశ మారక ద్రవ్యం సమకూరుస్తున్నారు. మన దేశంలోని అనేక నమూనాలు సర్వజనామోదం పొందాయి. కాని వాటిని మారుతున్న పరిస్థితుల కనుగుణంగా తయారుచేయడానికి కృషి జరగాలి. ఢిల్లీ, బెంగుళూరు, బొంబాయి, కలకత్తాలలో నమూనాలఅభివృద్ధి కేంద్రాలున్నాయి.

భారతదేశపు ఎగుమతులు దెబ్బతినడానికి ముఖ్యకారణం సరుకుల నాణ్యం సంతృప్తికరంగా లేకపోవడమే. చేతివృత్తుల బోర్డు ఒక నాణ్యనిర్ణయ కేంద్రాన్ని నెలకొల్పింది. నాణ్యమైన చేతి తయారీ వస్తువులను తయారుచేసే ఉత్పత్తిదార్ల చిరునామాలతో ఒక డైరెక్టరీని తయారుచేశారు. నాణ్యప్రమాణాల పెంపుదల పథకంలో చేరవలసినదిగా అనేక రాష్ట్రాలను కోరడం జరిగింది.

అఖిల భారత చేతివృత్తులబోర్డు ప్రతి సంవత్సరం దేశంలో అనేక ప్రదర్శనలను నిర్వహిస్తున్నది. కొన్ని ప్రదర్శనల్లో పాల్గొంటున్నది. క్రిందటి సంవత్సరం నిర్వహించిన మణిపూర్, త్రిపురా చేతివృత్తుల ప్రదర్శనం మారుమూల ప్రాంతాలకు చెందిన కళాఖండాలను వెలికితేవడానికి తోడ్పడింది. ఉత్తరప్రదేశ్‌లోని మారుమూల ప్రాంతాలలో ఎర్రజేగురు మట్టితో తయారయ్యే వస్తువుల ప్రదర్శనలు ఆ ప్రాంతాలలోని చేతివృత్తుల వారి నైపుణ్యాన్ని వెలికి తెచ్చింది. భారత పారిశ్రామిక ప్రదర్శనంలో ప్రత్యేక సరుకులు ప్రదర్శించబడతాయి. ఆ సాసనాసారనుంచి తయారైన వస్త్రాలు అందులో ప్రదర్శిస్తారు. బీహారులో వరి, గోధుమ గడ్డితో తయారైన చాపలు, చుట్టలు కూడ ప్రదర్శిస్తారు.

మూడో ప్రణాళికలో:

పంట పెంపుదలకు పథకాలు

శ్రీ పిడతల రంగారెడ్డి

(ప్రణాళికా సమాచార శాఖల మంత్రి)

అభివృద్ధి ప్రణాళికలు సక్రమంగా అమలుజరగడానికి దేశంలో పరిశ్రమలను విరివిగా నెలకొల్పడానికి ముందు ఆహార ధాన్యాలను సమృద్ధిగా పండించడం అత్యంతావశ్యకం. ఈ దృష్ట్యా గత శతాబ్దంలో వ్యవసాయ కార్యక్రమాలపైన, నీటి పారుదల వసతుల విస్తరణపైన భారీ యెత్తున పెట్టుబడి పెట్టటం జరిగింది.

మూడో ప్రణాళికా కాలంలో తీవ్ర కృషి చేయవలసిన భారీ కార్యక్రమాలు ఇవి: 1. నీటి పారుదల, 2. భూసార సంరక్షణ, మెట్ట వ్యవసాయం, భూమి పునరుద్ధరణ, 3. రసాయనిక ఎరువుల, మామూలు ఎరువుల సరఫరా, 4. విత్తనాల అధికోత్పత్తి, సరఫరా, 5. మొక్కల సంరక్షణ, 6. మేలు రకం నాగళ్ళు, పనిముట్లు.

మూడవ ప్రణాళికలో ప్రస్తుతం ఉద్దేశింపబడిన వ్యవసాయోత్పత్తి లక్ష్యాలు దిగువ క్లుప్తంగా పేర్కొనబడినాయి.

సరకు	పరిమాణం	1960-61లో ఉత్పత్తి.	1965-66నాటికి లక్షీస్తున్న ఉత్పత్తి	పెరుగుదల శాతం
1. ఆహార ధాన్యాలు	మిలియన్ టన్నులు	76.0	100.0	31.6
2. నూనె విత్తులు	"	7.1	9.8	38.0
3. చెరకు-బెల్లం	"	8.0	10.0	25.0
4. నూలు	మిలియన్ బేళ్ళు	5.0	7.0	37.2
5. జనపనార	"	4.0	6.2	55.0
6. కొబ్బరి	మిలియన్ కాయలు	4500	5275	17.2
7. పోకచెక్క	వేల టన్నులు	93	100	7.5
8. జీడిపప్పు	"	73	150	105.5
9. మిరియం	"	26	72	3.9
10. యాలకాయ	"	2.26	2.62	15.9
11. లక్క	వేల, టన్నులు	50	62	24.0
12. పొగాకు	"	300	325	8.3
13. తేయాకు	మిలియన్ పౌన్లు	725	900	24.1
14. కాఫీ	వేల టన్నులు	48	80	67.7
15. రబ్బరు	"	26.4	85	70.5

మూడో ప్రణాళికలో మొత్తము వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకు రు. 1280 కోట్లు కేటాయించబడినాయి. ఇందులో నీటి పారుదల కార్యక్రమాలూ, భూసార సంరక్షణ పథకాలూ, సహకార కార్యక్రమాలూ కూడ చేరివున్నవి.

ఆహార ధాన్యాల పంటలన్నిటిలోకీ ముఖ్యమైనది వరి. మన దేశంలో మొత్తపు సాగు భూమిలో నాల్గవ భాగానికిపైగా తరిక్రిందనే ఉన్నది. ఒక్క రాజస్థాన్ మినహా కొద్దిగానో, గొప్పగానో వరి పండించని రాష్ట్రమేదీ లేదు. పర్వత ప్రాంతమైన కాశ్మీర్‌లోకూడా వరి పండించబడుతున్నది. ప్రభుత్వం వరి సాగు విషయంలో పెక్కు పరిశోధనలు జరిపించింది. ఫలితంగా జపాను పద్ధతి ఉత్తమమైనదని కనుగొనబడింది. మూడవ ప్రణాళికా కాలంలో జపాన్ పద్ధతి వరి సాగుకు ఎక్కువ ప్రోత్సాహమివ్వబడుతుంది. ఈ పద్ధతి ఏమంత కష్టమైనది కాదు. ప్రతి రైతు శ్రమపడితే యీ పద్ధతి ప్రకారము నుళువుగా సేద్యం చేసి మంచి ఫలితములను సాధించవచ్చును.

మన రాష్ట్రంలో

ప్రజల ఆదాయం వ్యవసాయంపైన అధికంగా ఆధారపడి ఉండే ఆంధ్రప్రదేశ్‌వంటి రాష్ట్రం ప్రాధాన్యత వహిస్తుంది. 1959-60 లో 2,80,00,000 ఎకరాలు అంటే రాష్ట్రపు మొత్తం విస్తీర్ణంలో నూటికి 43 వంతులు సేద్యం కాబడుతోంది. ఆహార ధాన్యాల విషయంలో ఆంధ్రప్రదేశ్ స్వయం సమృద్ధమే కాక అదనంగా ఉత్పత్తి చేయటంవల్ల దక్షిణాదికి ప్రధాన ధాన్యాగారంగా పరిగణించబడుతున్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైనప్పుడు రాష్ట్ర జనాభా 312.6 లక్షలు మూడవ ప్రణాళిక చివరకు జనాభా 4143 లక్షలవరకు పెరగవచ్చునని అంచనా. క్రమేపీ అధికమవుతున్న ఈ కాలంలో అదనంగా 16.43 లక్షల టన్నుల ధాన్యాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంపబడింది.

మూడవ ప్రణాళిక చివరకు అదనముగా 24.04 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేయాలని లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు వ్యవసాయ పరికరాలను రైతులకు సకాలంలో సులభంగా అందుబాటు చేయడం అవసరం. మంచి రకాల విత్తనాలు ఉత్పత్తి చేయడం, ఆ విత్తనాలను పదిలపరచటం కూడా అవసరం. ప్రణాళికా కాలంలో విత్తనాల క్షేత్రాలు విస్తృతం చేయడమే కాక ప్రతి అభివృద్ధి కేంద్రంలోను మరొక విత్తనాల గిడ్డంగి నిర్మింపబడుతుంది. ఈ కార్యక్రమానికి రూ. 200 లక్షలు ఖర్చు అవుతుంది. పట్టణ ప్రాంతాలలోనూ, గ్రామ ప్రాంతాలలోనూ కంపోస్టు ఎరువులు తయారు చేయడానికి పథకాలు వేయబడ్డాయి. వర్షపాతం అధికంగా వుండే ప్రాంతాలలో భూసారాన్ని కాపాడేటందుకు రు. 60,000 ప్రత్యేకింపబడ్డాయి. మేలురకం విత్తనాల సరఫరాకు రు. 40.50 లక్షలు ఖర్చు చేయబడతాయి. సస్య సంరక్షణవల్ల ఉత్పత్తిని అధికం చేయడానికి వీలవుతుంది. మ



పిల్లలకోసం డబ్బు పొదుపుచేయండి మరి
అప్పుడప్పుడూ అని అప్పుడూ అనుకోకండి

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్
కేంద్ర కార్యాలయం: మద్రాసు

రావలెను

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు ధవళేశ్వరం సర్కిలులో పనిచేయుటకుగాను యీ దిగువ నుదహరించిన ఉద్యోగములకు దరఖాస్తులు ది 20-12-1961 న గాని అంతకుముందుగాని "సూపరింటెండింగు ఇంజనీరు, ధవళేశ్వరం సర్కిలు, ధవళేశ్వరం తూర్పుగోదావరి జిల్లా వారి ఆఫీసుకు చేరవలెను.

(1) డాఫ్స్మన్‌లు- 3 వ తరగతి
(2) టైపిస్టు
(3) లాకు/ వాచ్చు సూపరింటెండెంట్లు.
(4) టెలిఫోను గుమస్తాలు.

దరఖాస్తు పత్రములు, ఉద్యోగార్హతలు తెలుపు నిబంధనలు ది 1-12-1961 తేదీ నుండి ఆఫీసు పనిచేయు దినములలో పై ఆఫీసు నుండి రూ 1-02 న పై (పన్నుతో సహా) నగదుకట్టి పొందవచ్చును. ఈ పత్రములు ది 15-12-1961 తరువాత పంపబడవు.

టి. సి. క్రిష్ణారావు
సూపరింటెండింగు ఇంజనీరు.

PHILIPS
PHILETTA



B3CA07U
BASIC PRICE Rs. 285/- net
Plus Excise Duty Rs. 23/-
(All other taxes extra)
★Attractive modern two-tone Philite Cabinet of ample dimensions ★ All wave coverage ★ 5 Noval valves ★ 5" loudspeaker with "Super-M" Ticonal Magnet ★ High sensitivity and selectivity ★ Fully tropic proof
PHILIPS novofonic RADIO
A NEW WORLD IN SOUND
AUTHORISED PHILIPS RADIO DEALER

యూనివర్సల్ ట్రేడింగ్ & రేడియో హౌస్
1240, అబిడ్స్ రోడ్, హైదరాబాద్;
ఫోన్: 35548
కాచిగూడ స్టేషన్ రోడ్,
ఫోన్: 64939
రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.
ఫోన్: 74915.
[Excellent.]

సెంట్రల్ రైల్వే
టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనులకు 19-12-1961 మధ్యాహ్నం 12-00 గం॥ వరకు అందునట్లు నిర్ణీత ఫారములో టెండర్లు పంపవలెను.

	అంచనా ఖరీదు	కోరబడిన డిపాజిట్ పైకం
మెట్టుగూడ:- సిగ్నల్ & టెలికమ్యూనికేషన్ వర్క్షాపులో ఎలక్ట్రికల్ సిగ్నల్ సెక్షనుకు షెడ్ నిర్మాణం:	రు. 56000/-	రు. 1,400/-

పని ప్రారంభించుటకు ఆర్డర్లు అందిన తేదీ నుండి 6 మాసములలోపు పని పూర్తి చేయవలెను.

ఇతర వివరములు, టెండరు ఫారములు రు 2/- చెల్లించినవి డివిజనల్ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కన్స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికిందరాబాద్ నుండి పొందవచ్చును.

క్షేత్ర గాథలు:

పశ్చిమ గోదావరిజిల్లాలో సాంద్ర వ్యవసాయ పథకం

భారతదేశంలో జనాభా పెరుగుదలతోపాటు. వ్యవసాయ సరుకుల ఉత్పత్తి కూడ పెంచవలసి వున్నది. అందులో ఆహారధాన్యాల వుత్పత్తి అత్యవసరంగా హెచ్చించ వలసిన అవసరం ఎంతో వుందని అందరూ గుర్తించిన విషయమే! అందుకని అధికాహారోత్పత్తిని సాధించడానికి నేడు ఎన్నో ప్రణాళికలు అమలు పరచబడుతున్నాయి. ఈ ప్రణాళికలను అమలు పరచటం మూలంగా మనం కొంత వరకు అభివృద్ధిని సాధించాలి,

అసలు వ్యవసాయ దారులకు. శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని అందజేసి, దాని ఫలితంగా వారట్టి శాస్త్రీయ పద్ధతులను అవలంబించేటట్లు చేయడంలోనే యీప్రణాళికల ఫలితాలు ఆధారపడి వున్నాయి. నిజంగా ప్రతిరైతు అధికోత్పత్తికి దోహదం చేయగల శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించడానికవసరమైన అవకాశాలు కలుగజేసినపుడు, అధికోత్పత్తి తప్పక జరిగితీరుతుంది. ఒకసారి ఇట్టి శాస్త్రీయ పద్ధతులను రైతులకు నచ్చేటట్లు నిరూపించిన, రైతులు తమంట తాముగా ఆ పద్ధతులను అవలంబించడానికి అవకాశమున్నది. అయితే ఏశాస్త్రీయ పద్ధతిని అయినా రైతులకునచ్చేదేలా? ఆపద్ధతి లేక పద్ధతులు అవలంబించినపుడు, ఆరైతుకు దిగుబడి ఎక్కువగా రావాలి! అంతేగాక యీ శాస్త్రీయపద్ధతులు పెద్దకష్టంలేకుండా సామాన్యరైతుకూడా ఆచరణలో పెట్టేటట్లుండాలి

ఒక ప్రాంతంలో ఒక శాస్త్రీయ పద్ధనివలన ఎక్కువ ప్రయోజనముంటుందని నిర్ధారణచేసి. రైతులకు నచ్చేటట్లు తెలియజెప్పవలసిన బాధ్యత వ్యవసాయ శాస్త్రనిపుణులు. వ్యవసాయ శాఖాధికారుల వైవున్నది. ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలలో ఏండ్లతరబడి చేసిన పరిశోధనల ఫలితంగా అధికోత్పత్తికి దోహదం చేసే శాస్త్రీయపద్ధతులు బయటపడతాయి. అవి మేలైన విత్తనం కావచ్చు, మంచి సాగు పద్ధతి కావచ్చు, లేక మంచి ఎరువు కావచ్చు, లేక మంచి వ్యవసాయ పనిముట్టు అయి వుండ వచ్చు!

ఒక ప్రాంతంలో ఒక ప్రత్యేక శాస్త్రీయ పద్ధతిని అవలంబించినపుడు హెచ్చు లాభమని నిర్ధారణ నిర్ధారణకు వచ్చినపుడు, ఆపద్ధతి రైతులకు నచ్చేటట్లు చేయుట అధికోత్పత్తి సాధనలో రెండవ మెట్టు. ఇక ఆపద్ధతులను అవలంబించడానికి అవసరమైన వసతులు, సౌకర్యాలు, సరుకులు ప్రతిరైతుకు అందేటట్లు చేయడం మూడో మెట్టు. ప్రతిరైతు విధిగా యీ అవకాశాలను వినియోగించుకొని యీ శాస్త్రీయ పద్ధనులను అవలంబించడం నాలుగో మెట్టు. ఇన్ని దశలలోనూ వ్యవసాయ శాఖ, తత్సంబంధించిన యితర శాఖలూ, రైతులూ ఒకరికొకరు సహకరించుకుంటూ పోయినపుడే నూటికి నూరు పాళ్ళు అధికోత్పత్తి సాధించడానికి అవకాశముంటుంది. ఇందు ఏ ఒక్క దశలోనైనా సరియైన విధంగా పథకం అమలు పర్చకపోయిన పూర్తి ఫలితం దక్కదనేది నిర్వివాదం.

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని, ఒక ప్రాంతంలోని రైతులు, ముఖ్యంగా నీటి పారుదల తదితర సౌకర్యాలుగల ప్రాంతంలోని రైతులు నూటికి నూరుపాళ్ళ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించేటట్లు చేసిన, ఆ ప్రాంతంలో వ్యవసాయోత్పత్తి ఎంత వరకు సాధించ వచ్చుననే వుద్దేశ్యంతో ఒక కొత్త పథకం మన దేశంలో నేడు కొన్ని జిల్లాలలో ప్రయోగాత్మకంగా అమలు జరుపబడుతోంది. ఈ పథకాన్నే "సాంద్ర వ్యవసాయ పథకం" అని పిలుస్తున్నారు. ఇంగ్లీషులో క్లుప్తంగా యీ పథకాన్ని "పాకేజీ ప్రోగ్రాం" అని పిలుస్తున్నారు.

కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ నిర్ణయం ప్రకారం మన దేశంలో పశ్చిమ గోదావరి (ఆంధ్రప్రదేశ్), మహబూబ్ (ఉత్తర ప్రదేశ్), పాలి (రాజస్థాను), రాయపూరు (మధ్య ప్రదేశ్), తంజావూరు (మద్రాసు), గాంధియానా (పంజాబు), అలిఘర్ (ఉత్తర ప్రదేశ్) అను ఏడు జిల్లాలలో యీ సాంద్ర వ్యవసాయ పథకాన్ని 1960 నుండి అమలు పరుస్తున్నారు. కాగా సంబల్పూరు (ఒరిస్సా), బర్దాన్ (పశ్చిమ బెంగాలు) సూరతు (గుజరాత్), మండ్య (మైసూరు) పాలఘాట్ (కేరళ), అలెప్పీ (కేరళ) అను జిల్లాలలో యీ పథకం యీ సంవత్సరం నుండి అమలు పరచబడుతోంది. పశ్చిమ గోదావరి జిల్లాలో యీ పథకానికి 1960 డిసెంబరులో ప్రారంభోత్సవం జరిగింది.

పశ్చిమ గోదావరి జిల్లాలో వరి, చెరకు, మిర్చి, అరటి చాల ప్రధానమైన పంటలు. వీటి ఉత్పత్తి అధికంగా సాధించడానికి యీపథకం నిర్దేశించబడింది. ఈపథకంక్రింద నలుగురు వ్యవసాయ శాస్త్ర నిపుణులు ప్రోజెక్టు ఆఫీసరు ఆధ్వర్యాన ఏలూరు కేంద్రంగా పని చేస్తున్నారు. పైన చెప్పిన పంటల విషయంలో ఏయే శాస్త్రీయ పద్ధతులనవలంబిస్తే. అధికోత్పత్తిని సాధించవచ్చునో యీనిపుణులంతా కలిసి కట్టుగా ఆలోచించి. అదివరకు జరిపిన పరిశోధనా ఫలితాల ఆధారంగా ఒక నిర్ణీతమైన పద్ధతులను రూపొందిస్తారు. ఈపద్ధతులను రూపొందించడానికి ముందు ఈజిల్లా పరిస్థితిని యావత్తూ కూలంకషంగా పరిశీలన చేశారు. అసలు రైతులు అవలంబించే పద్ధతు లేమిటి? వాటి మూలకంగా నేడు రైతులకు వచ్చే దిగుబడు లెంత? ఆదాయమెంత? అనే విషయాలు తెలుసుకొని, దాని ఆధారంగా నూతన విధానాలను నిర్ణయిస్తారు. నూతన విధానాలను, పద్ధతులను రైతులాచరించినపుడు రైతులకు మేలురకపు విత్తనాలు, రసాయనికపు ఎరువులు, మంచి మనిముట్లు- ఎంతవరకు కావలసి వుంటాయో లెక్కకడతారు.

వ్యవసాయ శాస్త్ర నిపుణులు ప్రోజెక్టు ఆఫీసరు ఆధ్వర్యం క్రింద యీ నిర్ణీతపద్ధతులు రైతులాచరించుటకు పీరుపడుతుంది. భూసార నిపుణుడు (సోయిల్ టెస్టింగు అధికారి) మట్టిమచ్చులను పరిశీలించి సలహా యివ్వడానికి) సేద్యవిధాన నిపుణుడు (అగ్రానమిస్టు), సస్యరక్షణనిపుణుడు (ప్లాంట్ పాథాలజిస్టు స్పెషలిస్టు) కమత నిర్వహణ విషయ నిపుణుడు (ఫారమ్ మేనేజిమెంటు ఎక్స్‌పర్టు) అందరూ కలసి అవసరమైన నూతన విధానాలను రూపొందిస్తారు.

వ్యవసాయ శాస్త్ర నిపుణులు రూపొందించిన శాస్త్రీయ పద్ధతులను గురించి రైతులలో ప్రచారం చేయడానికి, రైతులకు నచ్చచెప్పడానికి వీలుగా ప్రత్యక్ష ప్రదర్శనా కేంద్రాలను రైతుల పొలాలలోనే ఏర్పాటు చేయడానికి, రైతుల కవసరమైన మేలురకపు విత్తనాలు, పనిముట్లు, రసాయనికపు ఎరువులు సరిగా అందేటట్లు చూడటానికి, సస్యరక్షణ కార్యక్రమాలు త్వరితగాగా అమలు జరపడానికి, ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రణాళిక సిద్ధంచేసి, దాని ప్రకారం సేద్య విధానాలను కొనసాగించటానికి ప్రతి జిల్లాలోనూ ఇద్దరేసివ్యవసాయ విస్తరణోద్యోగులు, పది మంది విలేజి లెవెలు వర్కర్లు (గ్రామ సేవకులు) అదనముగా నియమించ బడ్డారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో ప్రస్తుతం 20 బ్లాకులలో యీ సాంద్ర వ్యవసాయ పథకం అమలు జరుపబడుతోంది. అక్టోబరు 2న క్రొత్తగా రెండు బ్లాకు లేర్పాటు చేయబడ్డాయి. ఈ రెండు బ్లాకులలో కూడా యీపథకం అమలు పరచడానికి తగుచర్యలు తీసికోబడుతున్నాయి.

అనుకున్నదానికంటె అధికకృషి

అసలు భారత ప్రభుత్వం నిర్ణయం ప్రకారం మొదటి సంవత్సరంలో మొత్తం పంటల విస్తీర్ణంలో 25 శాతం మేరమాత్రమే యీపథకాన్ని అమలు పరచాలని నిర్ణయించ బడింది. అంతేకాదు అయిదో సంవత్సరం నాటికి నూటికి నూరుపాళ్ళ పంటల విస్తీర్ణంలో యీపథకానికి సంబంధించిన సకల సూత్రాలనూ అమలు పరచాలని నిర్ణయించు కొన్నారు. గత రబీ (ప్రైరు) కాలంలో 170 గ్రామాలలో భారత ప్రభుత్వం నిర్ణయించిన దానికంటె ఎక్కువగా, అంటే నూటికి 40 వంతుల విస్తీర్ణం మేర అంటే (56,431 ఎకరాలలో) యీపథకం ప్రకారం పరి పంటవిషయంలో అభివృద్ధికరమైన పద్ధతుల నన్నిటిని అవలంబించారు. అలాగే మిర్చి పండించే విస్తీర్ణంలో నూటికి 20 పాళ్ళ మేర (2,784 ఎకరాలలో) ఈ పథకం ప్రకారం అభివృద్ధికరమైన పద్ధతులను అవలంబించిఅధికోత్పత్తి సాధించారు.

అధికోత్పత్తిని సాధించడాని కిదివరలో అమలు పరుస్తూన్న ప్రణాళికలకూ, ఈకొత్త పథకానికి గలతేడా ఏమిటి?

1. అధికోత్పత్తి సాధించడానికి అవసరమైన పంగురూ, సకాలంలో ఎరువు రైతుకూ యితర ప్రణాళికల ద్వారా అందుబాటులో లేవు. ఈపథకంప్రకారం పనికి హంగులూ, అన్నివసరులూ, అంటే రైతులకిట్టి కష్టం లేకుండా ఏర్పాటు చేయ బడుతున్నాయి.

2. ఇదివరకు రైతులకు కావలసిన రసాయనికపు ఎరువులు, మేలురకపు విత్తనాలు అవసరమైనంత మేర లభ్యమయ్యేవికావు ఈపథకం ప్రకారం ప్రతి రైతూ తన కవసరమైనంత మేర సంపాదించుకోవచ్చును.

3. ప్రతిరైతుకు సహకారసంఘాల ద్వారా అవసరమైతే అప్పు మంజూరు చేయుట జరుగుతోంది.

4. రైతుల పొలాలలో ప్రత్యక్ష ప్రదర్శనా కేంద్రాలనూ, పరిశీలనా కేంద్రాలనూ నెలకొల్పి, రైతులకు నూతన పద్ధతుల వలనకలిగే ప్రయోజనాలను తెలియజెప్పి, రైతులకు పద్ధతి నచ్చేటట్లు చేస్తారు. ఇలాంటి కేంద్రాలు ప్రతి గ్రామంలో నూ యిపుడు ఏర్పాటు చేయబడుతున్నాయి.

5. ఈ పథకం అమలు వలన అసలు ఏమైనా అధికోత్పత్తి జరుగుతుందా లేదా అనే విషయం నిర్ధారణ చేయడానికి, అర్థగణాంక శాఖ అంచనాలు శాస్త్రీయంగా శయారు చేస్తుంది ఈ విషయం తేల్పటానికి ప్రతి గ్రామంలోనూ గ్రామ కమిటీలు నెలకొల్పారు. గ్రామ కమిటీకి చెందిన రైతులే తమ గ్రామములో యీ పథకం ద్వారా ప్రతి రైతుకూ ఇదివరకటి కంటె అధికంగా ఎంత పండింది? అని ఆరాతీసి లెక్కకడ్తారు.

ఈ విధంగా మొదటి నుంచి చివరవరకూ ప్రతి చిన్న విషయంలోనూ వ్యవసాయశాస్త్ర నిపుణుల, ప్రోజెక్టు అధికారి ఆధ్వర్యం క్రింద ఎంతో జాగ్రత్త తీసుకోబడుతోంది. ఆ విధముగా రైతులు అధికోత్పత్తి సాధనకై మరింత ముందడుగు వేస్తున్నారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం

లోక సభలో వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 26

ఆరోగ్య మంత్రి శ్రీ డి.పి. కర్మార్కర్ లోక సభలో శ్రీ బసుమతారి అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ, ద్వితీయ ప్రణాళికా కాలంలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద రు 4,45,61,000 ఖర్చు అయినట్టు అంచనా వేయబడిందనీ, కాగా ఇప్పుడు ప్లానింగు కమిషను రు 50 కోట్లు కార్యక్రమ పరిమితిని ఆమోదించిందనీ, ఆర్థిక కేటాయింపు మాత్రం రు 2697 57 లక్షలు అనీ, దీనిని పెంచే విషయం అవసరమైతే పరిశీలించడం జరుగు తుందనీ చెప్పారు. నమోదు అయిన లెక్కల ప్రకారం 1956 లో జననాల రేటు 23.3, మరణాల రేటు 10 9 అనీ 1960 లో జననాల రేటు 24.6 అనీ. మరణాల రేటు 10.4 అనీ చెప్పారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమం క్రింద సత్ఫలితాలను సాధించడానికి చర్యలు తీసుకోబడ్డాయని ఆరోగ్య మంత్రి శ్రీడి.పి. కర్మార్కర్ లోక్‌సభలో ఈమధ్య శ్రీ హేజారువా, శ్రీ రామేశ్వర్ కాందియా అడిగిన ఒక ప్రశ్నకు లిఖితంగా జవాబిస్తూ చెప్పారు. నాలుగు అంశాలతో కూడిన కుటుంబ నియంత్రణ కార్యక్రమం ప్రారంభించ బడిందనీ. యీ విషయమై తగినంత చైతన్యం కూడా దేశంలో ఉద్బుద్ధమైందనీ యీ కార్యక్రమాన్ని ప్రజలు ఆమోదించారనీ ఆయన చెప్పారు. గ్రామప్రాంతాలలో యీనాడు సుమారు 3,124 కుటుంబ నియంత్రణ చికిత్సా కేంద్రాలు, పట్టణ ప్రాంతాలలో 1042 కేంద్రాలు ఉన్నాయని చెల్లడించారు. 1953 తో 7828 సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు జరుగగా, 1960 లో 37,951 శస్త్ర చికిత్సలు జరిగాయి. ఇప్పుడు కుటుంబ నియంత్రణలో శిక్షణ పొందినవారి సంఖ్య 4,055 పైగా ఉంటుంది. కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ రంగాలలో పరిశోధనలు జరుగుతున్నాయి. .....

ఫిలిం అవార్డుల సభలో
గల్లంతైన ట్రాఫీ

హైద్రాబాదు, నవం 26

మొఘలే-ఆజం ఫిలిం అవార్డులలో శ్రీ యం. కె. సయ్యద్ బహుమతిపొందిన ట్రాఫీ దొరికిసొత్తుతోపాటు శాకట్టులో వుండగా నగర పోలీసు శాఖ దానిని స్వాధీనం చేసుకొన్నారు.

ఇటీవల గాంధీభవన్‌లో జరిగిన అవార్డుల ప్రదానసభలో మొఘలే ఆజం చలనచిత్ర నటులు, టెక్నీషియన్లతో పాటు శ్రీ యం. కె. సయ్యదుకు ట్రాఫీ అంద చేయబడినది. చిత్రంలో సెట్లు మొదలైన వాటిని ఆయన సమకూర్చారు. బహుమతుల ప్రదానం జరిగిన కొద్దిక్షణాలలోనే వేదికమీద ట్రాఫీ మాయమైనదని కార్యక్రమ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోయిన ట్రాఫీ యిప్పుడు బేగంబజారు పోలీసు స్టేషనులో భద్రపరిచి చోరీనిగురించి పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

లేఖినావళి

సంఘ సేవకులకు తగు ప్రాతినిధ్యం

ఆర్యా!

రాబోయే యెన్నికలలో సంఘ సేవకులకు, మహిళలకు తగు ప్రాతినిధ్యం యివ్వవలసిన బాధ్యత కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీపై యెంతయైన ఉన్నది. ఉదాహరణకు జాతీయ ముస్లిం మహిళ శ్రీమతి జబేదా బేగం ఎం. ఎ పట్టభద్రురాలై సాంఘిక సేవయందు అనుభవము గడించి క్రింది నుండి వివిధ కాంగ్రెసు కమిటీల స్థాయిలో సిఫారసు చేయబడినను ఆమెకు ఎలెక్షన్ టికెటు ఏల దొరకలేదు? పైగా ఆమె కోరిన నియోజకవర్గము ఇతరుల కేల యివ్వబడినది? టికాంగ్రెసు అధ్యక్షులు శ్రీ విసి రాందేవుఆదర్శమూర్తియైన కాంగ్రెసు వాది సుల్తానుబజారు నియోజకవర్గం నుండి సాధారణముగా సిటీ కాంగ్రెస్ అధ్యక్షునకు టికెట్టునిచ్చు సాంప్రదాయమున్నను శ్రీరాందేవుకు లభించలేదు. మహిళలలో చైతన్యము తీసికొనివచ్చి. విశాలాంధ్రకొరకు కూడ శ్రమముగా కృషిచేసిన శ్రీ యల్లాప్రగడ సీతాకుమారికి అభ్యర్థిత్వము కాంగ్రెస్ పార్టీ తరపున లభించినదా? వెనుకబడిన తరగతుల తరపున కృషి చేయుచున్న శ్రీనారాయణరావువంటి యువకులు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా ఎన్నుకొనబడుటకు అర్హులు. కేంద్ర ఎన్నికల కమిటీ పైఅంశముల దృష్టితో తిరిగి తమ జాబితాను పునః పరిశీలింపగలదని ప్రార్థన.

ఇట్లు
సికింద్రాబాదు ఒక కాంగ్రెసు
27-11-61. కార్యకర్త.

వచన మహాభారతం

కృష్ణద్వైపాయన విరచిత మహాభారతం పంచమ వేదంగా సన్నుతి కన్నది. దాన్ని సులభశైలిలో ఆబాలగోపాలానికి అర్థావబోధకరమైన సంవిధానంలో శ్రీ కాజ రాధాకృష్ణశాస్త్రి తెనుగువచనంలో పంతరించారు. శిష్ట వ్యావహారికంలో శ్రీ శాస్త్రి మహాభారతాన్ని సంగ్రహ పరచి విషయవిపులతకు లోటు రాకుండా తెనుగుబాలలకు మహిళలకు ఇతర సాధారణజనానికి పంచమ వేద సారాన్నందూడాజయడం అభినందనీయం.

మహాభారతం పద్దెనిమిది పర్వాల విస్తారేతుదండం. దాన్ని తెచ్చుకొని కొరికి ముక్కలుగా నమిలి ఇతు రసాన్నిపీల్చి ఆస్వాదించగల శక్తిసామర్థ్యాలు ఏ కొంతమంది పండితులకో తప్ప బహుజనుల కుండవన్నది నిర్వివాదం. భౌతికవిలువలు పెరిగిపోతూ జీవితాలకు ఆధ్యాత్మికవిస్ఫూర్తి విడంబించక ప్రపంచంమీద నిస్పృహపెరిగిపోతున్న యీ రోజుల్లో మనరాధాకృష్ణ పండితులవంటి ఆధ్యాత్మికచేతనుకూడాఉద్బోధిస్తూనేఉన్నారు- భౌతికవిలువలకు ఆధ్యాత్మిక సంపదాయజ్ఞతను జోడించాలని. అందుకు అనుగుణమైనరచన యీ మహాభారత వచనగ్రంథం. మహాభారతం అసులగ్రం పరిశీలించినవారు యీ కాలంలో అరుదు.మహాభారతంతికాల సత్యాల ప్రబోధంతప్పనేరుకాదు ఆఉద్గ్రంథాన్ని సారరూపములోనైనా పరిశీలించేఅవకాశం శ్రీరాధాకృష్ణ శాస్త్రి కృషివల్ల లభిస్తున్నది. మహాభారత కథా సందర్భంగా వర్ణాంచబడిన వివిధ సూక్తులు, నీతులు, నిత్యప్రవచనాలను ప్రత్యేకమైనపైపులో ముద్రించి పాఠకులకు ఒక మార్గదర్శకరీతిని యీ వచనరచనసాగింది. కథాకథన దృష్టియేకాక ప్రబోధాత్మకత ఆధ్యాత్మికదృష్టికూడా రచనా విధానంలోను ముద్రణావిధానంలోనుద్యోతకమౌతున్నాయి.

కథానుగుణంగా శ్రీ బలరామాచార్య రచించిన 25 చిత్రాల ఆర్టుప్లేట్లుకూడా ఈవచన మహాభారతానికి అలంకార రచనగా ఉన్నాయి.

పద్దెనిమిదిపర్వాలూ 490 చాప్టర్లో సులభవచనశైలిలో 199 శీర్షికలక్రింద వ్రాసి అందజేయబడుతున్న ఈ వచన వేదగ్రంథం నిన్న ఆదివారంనాటి సాయంత్రం సికింద్రాబాదులో ఆవిష్కరించబడింది. ది, ఈ కృతిపోషకుడుగాఉండి శ్రీ పళ్ళా శంకరయ్య(శ్రీరామాబుక్ డిపో,సికింద్రాబాద్), తమమామగారు స్వర్గీయ చందారామన్నకు కృతజ్ఞతవిచే ఈగ్రంథాన్ని అంకితమిప్పించడం కూడాఒక విశేషం.

(మా.వి)

నవమోనా రైలింజను తయారీ

హైద్రాబాద్, నవం 26

ఇనుపదారికి బదులు కర్రపలకలతో వేసినదారిపై నిమిషానికి 140 అడుగులదూరం ఒక బోగీతోనవో నడిచే నమోనా రైలింజనును ఇరువదేండ్ల యువకుడు శ్రీ పి. నారాయణరావు ధనశేశ్వరంలో తయారు చేశాడు.

కావలెను

లారీ డ్రైవర్లు- రామగుండమువద్ద పని చేయుటకు మంచి అనుభవము, లైసెన్సు కలిగి యుండవలెను. దుర్గారాం ప్రసాద్, జూబిలీహిల్స్ హైద్రాబాదుకుగాని, దుర్గారాం ప్రసాద్, గోదావరిఖని, రామగుండము నకుగాని దరఖాస్తులు పంపవలెను.

నేటి రాత్రి
కె. ఎస్. ఫిలిమ్స్:
రుమ్రూ

తా: మధుబాల, కిషోర్‌కుమార్, చంచల్, ఇయంత్, లలితాపావర్, సజ్జన్, అనూప్‌కుమార్
దర్శకత్వం శంకర్ ముఖర్జి
సంగీతం కిషోర్ కుమార్
ప్రభాత్- హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
—విజయ విశుదల.

నేటి రాత్రి
ఎ. టి. ఫిలిమ్స్:
ఓపెరా హౌస్

తా: సరోజాదేవి. అజిత్, కె ఎన్. సింగ్, మారుతి, లలితాపావర్.
నిర్మాత:- ఎ. ఎ. నదీమ్‌వాల.
దర్శకత్వం:- పి. ఎల్. సంతోషి.
సంగీతం: చిత్రగుప్త
లిరిక్స్: మజ్రూ
రాయల్ లిబర్టీ
హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
మనోహర్- సికింద్రాబాద్
నేడు 2 ఆటలు: 6-30, 9-30.
సుధా పిక్చర్స్ విడుదల.

4వ సంయుక్త వారం!
రాజశ్రీ వారి:
శభాష్ రాజా

తా: నాగేశ్వరరావు, కాంతారావు, రేలంగి, రాజసులోచన, దేవిక.
అశోక్ అలంకార్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 6-15, 9-30
మార్కండేయ రమేష్
వరంగల్ నిజామాబాద్
కళిమహల్ - రాయచూర్
శ్రీ రాజరాజేశ్వరీ పిక్చర్స్ విడుదల.

హోమియోపాథియాన్
సంపూర్ణ
రామాయణం
గేవాకలర్‌లో (హిందీ)
నేటి రాత్రి
కృష్ణా
గుల్జార్ హౌజ్, హైద్రాబాద్
ఆటలు: 6-00 9-30
మరియు
మోహన్ రామా
నిజామాబాద్ వరంగల్
(తెలుగు చిత్రం)
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

నేడే చూడండి! నేడే చూడండి!
జీవస్మరణ సమస్యగా మారిన ప్రేమగాథ.
సిటిజన్స్ ఫిలిమ్స్
గంగాజమున
(టెక్నికలర్)



సంగీతం: నౌషాద్. దర్శకత్వం: నితిన్‌బోస్.
తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్ ఖాన్.
ప్యాలెస్- హైద్రాబాద్. ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥
ప్యారడైజ్- సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30
ఆటలసమయమున అడ్వాన్సు బుకింగ్.

సికింద్రాబాద్ ప్యారడైజ్‌లో స్త్రీలకు ప్రత్యేక యేర్పాట్లు
మరియు అశోక్ - నిజామాబాద్ లక్ష్మి - గుల్బర్గా
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత ఫిలిమ్స్, 158 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నేడే గొప్ప విడుదల
అశ్వరాజ్ ప్రొడక్షన్స్:
దీపావళి
తా: సావిత్రి. ఎన్. టి. రామారావు. కాంతారావు, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, పద్మనాభం, రమణారెడ్డి, సూర్యకాంతం.
సంగీతం: ఘంటసాల.
దీపక్ మహల్- హైద్రాబాద్
ఆటలు: 6-00, 9-30 గం॥

సైఫాబాద్‌లో అడ్వాంటెంట్ జనరల్స్ ఆఫీసుకు ఆనుకొనియున్న రవాన్ మంజిల్, కీర్తిశేషులైన అఫీసర్ ఇంగ్ బంగ్లా యొక్క నిర్మాణపు పట్టువులను
8.12.61 ఆదివారం
రవాన్ మంజిల్ ఆవరణలో ఉ॥ 11-00 గం.
వేలంలో అమ్మబడును

రంగురంగు పిక్సుడ్ పెద్దవైజు దూలములు, ఆర్. డి డబ్ల్యు ప్లాంక్స్ వగైరా చాలాములు, రెండు అందమైన ఆర్. టి డబ్ల్యు స్టైర్ కేసులు, ఒక అందమైన ఆకు రంగుల గ్లాస్ ప్యానల్, వెల్డింగ్ వర్కు, తలుపు ఒకవంద ఆర్. టి డబ్ల్యు అందమైన కొయ్య మరియు గ్లాస్ ప్యానల్స్ కిటికీలు, వజ్రాలాంటి ఇనుపముక్కలు, గర్డర్లు, పెద్ద మొత్తములో టిన్ షిట్లు, మోటారు ఇంజిన్లు, కప్పెలు, పాలిష్ రాళ్ళు, పాలిష్ చేయబడిన రాళ్ళు, కాస్ట్ ఐరన్ స్ట్రటింగ్స్, ఎలక్ట్రిక్ పోల్స్, పెద్ద మొత్తములో ఎలక్ట్రిక్ వైర్, వందల అడుగుల నీటి గొట్టములు మరియు అనేక రకముల వస్తువులు గలవు

వివరములకు వేలపత్రములు పంపింపబడుచున్నవి.

డిసెంబర్ 2 శనివారం తనిఖీ

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్ దివాన్‌దేవిడి, ఫోన్: 6111

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

మంగళవారం నవంబరు 28

410.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, (విజయవాడనుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, (విజయవాడ నుండి రిలే). 7-30 విజయవాడ వలె, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సుబద్ధ సంగీత్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఉపాహిందు: సుగంధసంగీత్, 1-15 కె. ఎమ్. బేగ్: తుమ్రీ, రాధ్రా, 1-30 వార్తా గోష్ఠి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-45 సాహిత్య నందిని, 6-30 గ్రామసుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 విజయవాడ వలె. 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 గాత్ర కదంబం, 9.30 హరికథ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 భక్తి రంజని. 6-55 ప్రసార విశేషాలు, 7-00 తె.వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయమూరి లక్ష్మి, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్ర గానము: కె. ఎస్. వీరరాఘవన్, వి. రామమూర్తి, 11-40 ఉన్నత పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికులకార్యక్రమము, 1-00 పేరంటం, స్త్రీలకార్యక్రమము, 1-30 యుగళ గీతావళి, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సాహిత్య నందిని, 6-30 గ్రామసుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 చిన్నపిల్లల కార్యక్రమము, 7-45 రేడియో వార్తావాహిని, 8-00 పున్నమాగమం, అభిజ్ఞాన శాకుంతల నాటకములో రెండవ భాగం (సంస్కృతము) రేడియో నందిని, 8-30 నగర వాణి, 7-00 తె-వా, 7-15 మరాఠీ శ్రోతలకు, 7-30 సుగమ్ సంగీత్, 7-45 రేడియో వార్తావాహిని, 7-55 విరామసంగీతం 8-00 ప్రసంగము (ఉర్దూ), 8-10 విరామ సంగీతం. 8-15 శ్రోతల ఉత్తరాలకు జవాబులు, 8-25 విరామ సంగీతం, 8-30 వీణ, వేణువు, వయొలిన్: నిలయ విద్వాంసులు, 9-00 ఆం-వా. 9-15 ఉ-వా, 9-30 బడే గులాం అలీ ఖాన్, మునవర్ అలీఖాన్. (హైదరాబాద్ జూబ్లీ హాలులో ఆ మహాతుల సమక్షమున జరిగిన హిందూస్థానీ సంగీత కచేరీలనుండి కొన్ని ఘట్టాలు) 10-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 మేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 మేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 2-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 విజయవాడ వలె. 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-15 గాత్ర కదంబం. 9.30 హరికథ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సెంట్రల్ రైల్వే

నోటీసు

సికింద్రాబాద్ అన్‌కరెక్టెడ్ గుడ్స్ ఆఫీసులోని నోటీసు బోర్డుపై అంటించిన జాబితా ప్రకారం సికింద్రాబాద్ గుడ్స్ ఆఫీసులో హక్కులేని, ఎట్టి సంబంధములేని వస్తువులు భారాభ్యర్థుని తరపున ఇండియన్ రైల్వేల చట్టపు 55, 56 సెక్షనుల ప్రకారం 10-12-1961 ఆదివారం ఉదయం 10-00 గం. బహిరంగ వేలములో అమ్మబడును. వేలమునకుగల వస్తువులకు సరైన రకము, పరిమాణము గలవని చెప్పుటకు రైల్వేవారు బాధ్యత వహించరు. మరియు వేలమునకుగల వస్తువుల నిలిపివేయుటకు హక్కుగలిగి యున్నారు. వేలమునకుగల వస్తువులను 9-12-61 శనివారం ఉ॥ 11-00 నుండి 1-00 గం. మరియు సా॥ 2-00 నుండి 5-00 గం. మధ్యన తనిఖీ చేసుకోవచ్చును.

డిజైనులు కోరబడు చున్నవి

కళాకారులనుండి అకాడమీ అధికార ముద్రకొరకు ఆంధ్రప్రదేశ్ లలిత్ కళా అకాడమీచే డిజైనులు కోరబడు చున్నవి. డిజైను 8 రంగులలో వుండవలెను. ఎంపికైన ఎంట్రీకి రు. 500/- నగదు బహుమతి యివ్వబడును. ఎంట్రీలు:

గౌరవ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్

లలిత్ కళా అకాడమీ

(ఆంధ్ర సారస్వత పరిషత్ బిల్డింగ్స్) తిలక్ రోడ్, హైదరాబాద్-1

కు 15-12-1961 లోపున అందజేయ వలెను.

భారత ప్రభుత్వ బహుమతి బాండ్ల డ్రా

ఆరవ బహుమతి బాండ్ల డ్రా 1-12-1961 శుక్రవారం ఉదయం 10-00 గం. దిగువ సుచాహంబిన ప్రకారం హైదరాబాద్ లో జరుపబడును.

హాల్ పేరు	రేటాయించబడిన వరుసలు	
	రు. 100/- విలువ "బి"	రు. 5/- విలువ "ఎ"
జూబ్లీ హాల్ (పబ్లిక్ గార్డెన్స్ లోపల)		

డ్రా చూచుటకు అందరు దయచేయండి.

డిసెంబర్ 1వ తేదీ నుండి గొప్ప విడుదల

రఘురామ్ ఫిల్మ్సు:

తండ్రులు కొడుకులు

(తెలుగు)

రా: కృష్ణకుమారి, శాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైదరాబాద్), నూతన నటి "శాంది"

నిర్మాత మరియు దర్శకుడు: హేమాంబరధర రావు.

సంగీతం: టి. చలపతిరావు.

కథ మరియు సంభాషణలు:- కె. ప్రత్యగాత్మ.

దీపక్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్ | లక్ష్మి వరంగల్

—వారి ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddi M. A. for the Golkonda Publication Lt. Golkonda Printing Press Hyderabad A. P.

డూరాండ్ కప్ రాష్ట్ర పోలీసుజట్టు కైవసం

ఢిల్లీలో జరిగిన డూరాండ్ ఫుట్-బాల్ అర్ధాంతిమ పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు నిరుటి జంట విజేత లయిన తూర్పుబెంగాల్ జట్టును 8-0 గోలులతో ఓడించి అంతిమపోటీకి చేరుకున్నది. మొదటిసారి ఆడగా "డ్రా" అయింది. రెండవ అర్ధాంతిమపోటీలో మోహన్‌బాగన్ (కలకత్తా) జట్టు ఇ ఎం ఇ. సెంటర్ జట్టు సికింద్రాబాదును 2-0 గోలులతో ఓడించి అంతిమ పోటీకి చేరుకున్నది.

అంతిమ పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీసుజట్టు తమ ప్రతిభను చూపించి ఒక్కగోలుతో నిరుటి జంటవిజేత లైన మోహన్‌బాగన్ (కలకత్తా) ను ఓడించింది. ఆట ప్రారంభమయ్యే ముందర భారత ఉపరాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు రెండుజట్లనూ పరిచయము చేశారు. ఈ ఆటను తిలకించడానికి 20 వేలమంది ప్రేక్షకులకు పైగా హాజరైనారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు. హైదరాబాద్ పోలీసు పతాకము క్రింద 1957వ సంవత్సరం గెల్చుకున్నది.

ఆట ప్రారంభమయిన ఆరవ నిముషములోనే శ్రీ జుల్ఫికర్ అందించిన బంతిని శ్రీ జఫార్ వినియోగించలేక పోయారు. ఆతర్వాత మూడవ నిముషములోనే మధ్యలో అందిన బంతిని వేగముతో శ్రీ జుల్ఫికర్ మోహన్ బాగన్ జట్టు గోలుమీదికి పంపారు. అది గోలయి కూర్చున్నది. వెంటనే పోలీసుజట్టు రెండుదాడులు జరిపారు కాని శ్రీయుతులు ఎడ్వర్డ్, మహమ్మద్ యూసఫ్‌లు దుర్వినియోగం చేశారు. బాగన్ జట్టు 16 వ నిముషములో గోలు చెయ్యాలని చూసింది కాని ఫలించలేదు. విరామానంతరము మోహన్ బాగన్ జట్టుకు గోలు చేయగల అవకాశము లభించింది. మూడు గజాలలో గోలు ఉండనగా బాగన్ జట్టులోని ప్రముఖ ఆటగాడయిన శ్రీ గోస్వామి అందించిన బంతిని సెంటర్ ఫార్వర్డు శ్రీ సలుద్దీన్ తలతో సరిగా కొట్టలేకపోయాడు. ఆంధ్రా పోలీసు జట్టు ముఖ్యంగా శ్రీ గోస్వామిపై నిఘా వేసి ఆయనఆటలు సాగనివ్వలేదు పోలీసుజట్టు రక్షణ శ్రేణిలో శ్రీయుతులు నయీమ్, రెడ్డి, అఫ్‌జల్ కంచు కోటలవలె నిలబడినారు.

ఆంధ్రాపోలీస్:- శ్రీయుతులు జుల్ఫికర్ (నాయకుడు), సలీం, రెడ్డి, కలీమ్, నయీమ్, పాలె, అఫ్‌జల్, జఫార్, యూసఫ్ ఖాన్, ఎడ్వర్డు, మరియు మహ్మద్ యూసఫ్.

మోహన్ బాగన్:- శ్రీయుతులు యస్. శేఖ్, రెహమాన్, జర్నల్ సింగు, యస్. గుహ, కెంపయ్య, బెనర్జీ, దీపూదాస్, చక్రవర్తి, సలుద్దీన్ చున్నిగోస్వామి మరియు అరమై నాయగం.

ప్రదేశ్ విద్యార్థులజట్ల విజయాలు

కలకత్తాలో జరిగిన అఖిల భారత అంతర్ రాష్ట్ర పాఠశాల విద్యార్థుల అంతిమ ఫుట్-బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ జట్టు, పంజాబును 8-1 గోలులతో ఓడించింది. మొదట్లో పంజాబు జట్టు పైచేయిగా ఉంది. ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు సమర్థతతో ఆడి విరామ సమయానికి ఒక్కనిముషం ఉండనగా ఒకగోలు పైచేయిగా ఆంధ్రా నిలబడగలిగింది. ఆ గోలు శ్రీ పరమేశ్వర్ చేశారు. విరామానంతరం ఆంధ్రా జట్టులోని శ్రీ రషీద్ యింకొకగోలు చేశారు.

కలకాడి అంతిమ పోటీలో [illegible] జట్టు ఆంధ్రజట్టును 30-21 పాయింట్లతో ఓడించింది. చెబుల్-చెన్నిస్ అంతిమపోటీలో పశ్చిమబెంగాల్ జట్టు ఆంధ్రాజట్టును ఓడించింది.

విశ్వ విద్యాలయాల

బాస్కెట్-బాల్

మద్రాసులో జరిగిన దక్షిణ మండల అంతర్ విశ్వ విద్యాలయాల బాస్కెట్-బాల్ అంతిమ పోటీలో మైసూరు విశ్వ విద్యాలయం అణ్ణామలై విశ్వవిద్యాలయ జట్టును 86-45 పాయింట్లతో ఓడించింది. మొదట్లోనే మద్రాసును విశ్వ విద్యాలయం జట్టు, ఆంధ్రాను 58-47 పాయింట్లతో అతి కష్టంపై విజయం గాంచింది. ఆంధ్రా జట్టులోని జట్టు నాయకుడు శ్రీ దారవనేని వెంకటేశ్వర్లు ప్రతిభతో ఆడి 19 పాయింట్లు సాధించారు.

జాతీయబిడ్డు పోటీలు:

పూర్వాంధ్ర రాష్ట్రజట్టు

మూడవ అఖిల భారత జాతీయ బిడ్డుపోటీలు హైదరాబాద్‌లో డిసెంబరు 7 వ తేదీనుండి ప్రారంభం కానున్నవి. అందుపాల్గొననున్న పూర్వాంధ్ర రాష్ట్ర జట్టులో శ్రీయుతులు డా॥ సి. సాంబశివరావు, ఎస్. వెంకటరావు, ఏ. రాధాకృష్ణమూర్తి, యన్. తిరుమల రావు, కె. సుబ్బరామయ్య మరియు కె. వీరయ్య పాల్గొననున్నారు.

ఉస్మానియా వాలీ-బాల్ జట్టు

కటక్‌లో జరుగుతున్న దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయాల వాలీ-బాల్ పోటీలలో ఉస్మానియా జట్టు, యస్.వి. విద్యాపీఠ్‌ను 15-8; 15-5 పాయింట్లతో ఓడించి రెండవ రౌండులో మైసూరును 15-7; 15-17; 15-10 పాయింట్లతో ఓడించి అర్ధాంతిమ పోటీకి చేరుకున్నది. ఆంధ్రా విశ్వ విద్యాలయం జట్టు, మరాట్వాడాను 15-10; 15-12 పాయింట్లతో ఓడించినది.

జైపూర్ క్రికెట్ పోటీ కూడా "డ్రా"

ఇంగ్లండు-రాజస్థాన్ క్రికెట్ జట్ల మధ్య జరిగిన 3 రోజుల ఆట కూడా "డ్రా" గానే ముగిసింది. మొదటి ఇన్నింగ్స్‌లో రాజస్థాన్ జట్టు 268 పరుగులు చేసింది. శ్రీ సలీమ్‌దురాని 124 పరుగులు చేశారు. యం.సి.సి. జట్టు ఆరు వికెట్ల నష్టానికి 222 పరుగులు చేసింది. రాజస్థాన్ రెండవ ఇన్నింగ్సులో ఆరు వికెట్లనష్టానికి 165 పరుగులు చేసి విరమించింది. యు.సి.సి. జట్టు రెండు వికెట్ల నష్టానికి 86 పరుగులు చేసింది మొదటి ఇన్నింగ్సులో యం.సి.సి. జట్టులోని శ్రీ బారింగ్టన్ ఒక్క ఓవర్‌లోనే 26 పరుగులుచేసి అద్భుత ప్రజ్ఞను ప్రదర్శించడం విశేషం. శ్రీ దుంబారి బౌలింగులోవర్ (ఆరువిసురులు) లో మొదటిదానికి నాలుగు (బౌండరీ) రెండవ దానికి మూడు పరుగులు, 3వ బంతికి ఒక్కపరుగు, మిగిలిన మూడు బంతులకు ఆరేసి పరుగులు (సిక్సర్స్) చేయడం విడ్డూరాన వేల మంది ప్రేక్షకులను తన్మయం చేసింది.

-[ప కా]

చిత్ర సమీక్ష:

పెళ్ళికాని పిల్లలు

ఇక్కడి సాధి స్టుడియోస్‌లో శ్రీ పి. గంగాధరరావుచే నిర్మించబడ్డ హైదరాబాద్ మూవీస్ వారి పెళ్ళికాని పిల్లలు తెలుగుచలన చిత్రం ఈ వెల 24న జంట నగరాలలోనిసాగర్, టిఆర్‌లలో రామకృష్ణా పిక్చర్స్‌చే విడుదల చేయబడినది. ఈచిత్రములో నాయకీ-నాయకులుగా జమున, జగ్గయ్య నటించారు. దీనిలోని కథను వింటే అధికసంఖ్యలో ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు వారికొక ఇంటివాళ్ళను చేయడానికై పడే పాట్లు, సమాజంలో పొందే అవమానాలు, వయసు వచ్చిన ఆడపిల్లల మనోభావాలు, వారి అభిరుచులు నివరించబడ్డట్లు వ్యక్తమవుతుంది. అంతేకాకుండా చదువుకొన్న అమ్మాయిల పోకడలు యీచిత్రంలో చిత్రీకరించబడ్డాయి. ఈగురు అమ్మాయిలు తమ అభిరుచులకు తగ్గ భర్తలుకావాలన్న వాదనను వారి తండ్రి కుటుంబరావు (రమణారెడ్డి) సమర్థించి బిడ్డల కోరికలను నెరవేర్చలేక కడగొట్టు అల్లుడు వేణు (జగ్గయ్య) పెద్ద అల్లుడు హరి (పద్మనాభం) మిగతావారికి మనువులు కుదుర్చుటకై ఆడిన నాటకాన్ని గుర్తించినా ప్రేక్షకులిలా తిలకించి చిత్రాన్ని రక్తికట్టించి కథకు జీవం పోసి విద్యార్థికులైన తన నలుగురు అమ్మాయిలకు చక్కని గుణపాఠం నేర్పడానికి హరి వేణులకు అవకాశం కల్పించి వారికి తోడ్పడ్డాడు. తొందరపాటు స్వభావంగల ఆడపిల్లల తల్లిగా సూర్యకాంతం, కన్నకొడుకు శేఖర్, అప్రయోజకుడై (కాంతారావు) జులాయిగా తయారైనా పుత్రవ్యామోహంతో వానికై తపించే తల్లిగా హేమలత తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు. ఈ చిత్రంలో యీ కాలంలో పెండ్లి చూపులకై వధువులను చూడవచ్చే వరుల అర్భాటాలు. విద్యాధికులైన వధువులు వారిని యింటర్వ్యూలో పెట్టే తిప్పలు చివరకు వారు పరిస్థితుల ప్రభావానికిలోనై తమకు తాము ఆత్మ వంచన చేసుకోవడం భంగపడటం గత్యంతరం లేక కాలానికి పరిస్థితులకు దాసోహమనడం పెండ్లి కొడుకుల సత్యాగ్రహం మొదలైన సన్నివేశాలు తీడించబడ్డాయి. ఇంకా దీనిలో పబ్లిక్- కిడ్నాప్ గా డ్రామ్సులోని సుందర దృశ్యాలు అడుగడుగునా గోచరించాయి, సూర్యకళ రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి పద్మనాభం, హరనాథ్ రామకృష్ణ, చలం జగ్గయ్య పెళ్ళికాని అమ్మాయిలు అబ్బాయిలుగాచిత్రంలో మొదట స్త్రీపాత్రమై చివరకు వారు పెండ్లిళ్ళు చేసుకొని ఒక యింటివారు కావడంతో కథ ముగుస్తుంది. ఇది ఒక కుటుంబ చిత్రంగా రూపొంది ప్రేక్షకులను ఆనందపరవశులను చేస్తుందనటంలో సందేహంలేదు. దీనిలో వెలళ్ళ వేణుమాధవ్ చదల వాడగెస్టు ఆర్టిస్టులుగా నటించారు. శ్రీ సి. ఎస్. రావు దర్శకత్వాన తయారైన యీ చిత్రంలో చక్కటి సంభాషణలు, వసంతైన పాటలు వున్నాయి. వేణు సంగీతం తృప్తికరంగానే వున్నది. ఇంకా సాంఘిక చిత్రాలలో కనపడే విలెన్లు అనుసరించే పంథా (కౌర్యం, స్వార్థం యిత్యాదులు) దీనిలోనూ వున్నాయి. ఈ చిత్రం ప్రేక్షకుల మన్ననలందు కోగలదని ఆశించవచ్చు.

.....

చైనా కన్సులేట్లముందు నిరసన ప్రదర్శనలు

కలకత్తా, నవం 28

చైనా ఇటీవల కావించిన దురాక్రమణలకు నిరసనగా నిన్న కలకత్తా, బొంబాయిలలోని చైనా కన్సులేట్ కార్యాలయము ముందు భారీఎత్తున ప్రదర్శనలు జరిగాయి.

సంస్కృతం చదవదలిచే విద్యార్థికి స్కాలర్‌షిప్పు

రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్నదట

హైదరాబాద్, నవం 28

రాష్ట్రంలో 8వ తరగతి మండి సంస్కృతాన్ని ప్రత్యామ్నాయ భాషగా విద్యార్థులు ఆభ్యసించడానికి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. సంస్కృతాన్ని చదవదలిచే విద్యార్థులకు స్కాలర్ షిప్పులివ్వబడగలవనికూడా తెలుస్తున్నది.

హైస్కూళ్ళు ఇతర పాఠశాలల్లో సంస్కృతాన్ని ప్రాచుర్యస్థితికి తేవడానికి సంస్కృతాధ్యాపకుల్ని పంపి ఉపన్యాసాలిప్పించడానికి తలపెట్టబడుతున్నదట.

టీచర్ల పర్యవేక్షణలో బాగుడుమూత లాడుకుంటున్న మధ్యతరగతి కుటుంబాల పిల్లలు.

[మొదటి పేజీ తరువాలు]

కోసుండా యీభిన్నసంగాలపట్ల శ్రద్ధ కనపరచడం శ్రేయోదాయక మనీ డా॥ రాశాడ సూచించారు.

తమబోధనను స్వీకరించి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నూటికినూరు పాళ్లు ఉత్తీర్ణతపొందాలనే ఘనలక్ష్యంతోనే టీచర్లు కృషిచేయాలి గాని 50 శాతం 40 శాతం ఫలితాలతో ఊరుకోడం కూడదని డా॥ రాశాడ హితవు చెప్పారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతివారికి హైస్కూలు స్థాయి వరకూ విద్యగరపడం తప్పనివరి అవసరమని ఆయన ప్రస్తావించారు. విద్య వల్ల లాభాల్ని ప్రస్తావించి డా॥ రాశాడ ముఖ్యాముఖ్య విచక్షణ విద్య ప్రథమ ప్రయోజనమన్నారు. ఇతరుల అభిప్రాయాలతో ఏకీభవించకపోయినా వారి అభిప్రాయ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని మన్నించడం, సమాజంమీద చారిత్రక దుష్పరిణామాల ప్రభావాన్ని నిరోధించడం, జాతీయ దృక్పథం కల్పించడం, ఎవరికీ హక్కుల్ని తొలగించకుండా ఎవరికీ అన్యాయం చేయకుండా నైతిక సూత్రాల్ని ఉల్లంఘించకుండా వీలున్నంతలో సహాయపడే సూత్రబద్ధ జీవితాన్ని అలవర్చుకోడం విద్యావంతుల ధర్మమనీ విద్య ప్రయోజనం అప్పుడే సిద్ధిస్తుందనీ డా॥ రాశాడ తెలిపారు. సైన్సు సెక్షనాలజీ రంగాలలో, మనం ఏమాత్రం వెనుకబడరాదని ఆయన హెచ్చరించారు.

తరువాత శ్రీమతి రాశాడ కామేశ్వరమ్మ బాలికలకు బహుమతులను అందజేశారు. వినోద కార్యక్రమంతో సమావేశం ముగిసింది.

దక్షిణాదిభాష నేర్చుకొనేవారికి బహుమానం

కేంద్ర హోం మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 28

భారత పోలీసుశాఖకు చెందిన శిక్షణార్థులలో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం ఈ నాల్గు దక్షిణ భారత భాషలలో ఏదో ఒక భాషను నేర్చుకోవడంలో మిగతా వారికంటె మిన్న అనిపించుకొన్నవారికి "హోం మంత్రి బహుమానం" ఒకటి ఇస్తారని హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటించారు.

ఈ బహుమానం ప్రతి సంవత్సరం పి డబ్ల్యు డి న్యాయం సమయంలో ఇస్తారు, అయితే శిక్షణార్థి మాతృభాషపైన పేర్కొన్న భాషలకంటె భిన్నమైనదిగా ఉండాలి. దక్షిణభారత భాషల అధ్యయనంలో శిక్షణార్థులకు ఆసక్తి కలిగించడమే ఈ బహుమానం యొక్క ఉద్దేశం.

హిందీ మాతృభాషగాని ఒక శిక్షణార్థికి హిందీలో ప్రావీణ్యం సంపాదించినందుకుగాను ఇంతకుముందే ఒక బహుమానం ఇవ్వడం జరిగింది.

.....

శ్రీశైలంలో గవర్నర్ 'భగీరథ తపస్సు'

నీటి సౌకర్యాల పట్ల అసంతృప్తి ప్రకటన

హైదరాబాదు, నవం 28

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ యిటీవల శ్రీశైలం సందర్శించడానికి వెళ్ళి అక్కడి కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖకు చెందిన టూరిస్టుగెస్టు హౌసులో మకాం చేసిన సమయంలో ఒక రోజు ఉదయం స్నానం చేయడానికి నీరు దొరక్క రెండుగంటల పాటు అయన చాలా యిబ్బంది పడ్డారట.

శ్రీశైలంలో రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల రూపాయలు వ్యయంతో ఒక వాటర్ వర్క్సును నిర్మించి తద్వారా యాత్రికులకు నీటి వసతి కల్పించింది. గవర్నరు తనకు కలిగిన అసౌకర్యం దృష్ట్యా యాత్రికులకు కల్పించిన వసతి సౌకర్యాలపట్ల తమ అసంతృప్తిని వెల్లడించారని అక్కడ చేసిన నీటి సరఫరా యేర్పాట్లనుగురించి ఒక నివేదికను తాను హైదరాబాదు చేరేలోగా అందచేయవలసిందని కర్నూలు జిల్లా కలెక్టరును ఆదేశించారనితెలుస్తున్నది.

గుజ్జార్ తెగవారికి స్థిర నివాసం

సభకు ప్రధాని నెహ్రూ హామీ

ప్రారంభోత్సవం

డెహ్రాడూన్, నవం 26

స్థిరపడి వ్యవసాయాన్ని చేపట్టదలచే గుజ్జార్‌లకు యు. పి. ప్రభుత్వం భూములు ఇచ్చి పునరావాస పథకాల్ని కల్పించగలదని యు.పి ముఖ్యమంత్రి సి బి. గుప్త తెలిపారు.

ఇక్కడికి 40 మైళ్ళ దూరంలో గల జోహార్ పూర్‌లో నాల్గవ గుజ్జార్‌ల మహాసభలో ప్రసంగిస్తూ శ్రీ గుప్త గుజ్జార్‌లు నివసించే ఉత్తర ప్రాంతములో సేద్యయోగ్యమైన భూమి ఎక్కువగా లేకున్నా దక్షిణ ప్రాంతములో తమ ప్రభుత్వం వీరికై తగు భూమిని సేకరించిపెట్టగల దన్నారు

గుజ్జార్ తెగవారు దేశ ద్రిమ్మరి జీవితాన్ని గడిపేవారయినందున స్థిర నివాసం ఏర్పరచుకో దలచేది లేనిదీ వారే నిర్ణయించుకోవాలన్నారు. గుజ్జార్‌ల మహాసభకు ప్రారంభోత్సవముచేస్తూ ప్రధానినెహ్రూ ఈ నాలు తెగలవారు నివసించే యు.పి.పంజాబ్ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఈతెగల పట్ల ఒక సమష్టి విధానాన్ని అనుసరించాలని సలహా ఇచ్చారు. ఈతెగవారి ఇబ్బందులు అన్నింటిని ప్రభుత్వం నిర్మూలించాలని ఐతే వీరివిషయం మాత్రమే కాక పూర్తి దేశ దారిద్ర్యాన్ని గూర్చి గూడా ఆలోచించాలన్నారు.

ప్రధానినెహ్రూ ఇక్కడికిరాగానే ఘనమైన స్వాగతం ఇవ్వబడింది. మహాసభ స్థలానికి వెళ్ళే మైలు పొడవు తోవకు ఇరువైపులా వేలాది పురుషులు, స్త్రీలు పిల్లలు నిలబడి ప్రధానికి స్వాగతం చెప్పారు. యమునా నదికి అభిముఖంగాకల తేయాకుతోట కంపౌండులో దేశద్రిమ్మరుల తెగలగు గుజ్జార్ మహాసభకువేదిక నిర్మించబడింది

ప్రధాని వెంట యు.పి. ముఖ్యమంత్రి సి బి గుప్త కాశ్మీర్ ప్రధాని బక్షి గులామ్ మహమ్మద్ హిమాచల్ ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ ఫిల్‌గంగ బహద్దూర్ సింగ్, అజిత్ ప్రసాద్ జైన్ యు పి. మంత్రి. మండలి సభ్యులు ఇక్కడికి వచ్చారు.

కోణార్క్‌లో విమానాశ్రయం

న్యూఢిల్లీ, నవం 26

ఒరిస్సాలోని కోణార్కుకు వచ్చే పర్యటకులకై విమానాశ్రయంనిర్మింపబడగలదని నేడులోకసభలో ఎస్ ఎన్. ద్వివేదికి పౌర విమానయాన ఉపమంత్రి అహ్మద్ మొహియొద్దీన్ తెలిపాడు.

ఆస్పత్రి పరిస్థితులు

శ్రీశైలంలో నిలకోల్పబడ్డ ఆస్పత్రిలో పేద మూసాలుగా మందులు అందుబాటులో లేవని ఆస్పత్రి సిబ్బందికి అక్కడి వైద్యాధికారికి జీతాలు ముట్టటంలేదన్నది రాష్ట్ర గవర్నర్ దృష్టిలో పెట్టటం జరిగింది. ఈ వైద్యశాల గతంలో జిల్లాపరిషత్తు పర్యవేక్షణలో నిర్వహించబడేది. తర్వాత యిది పంచాయతీసమితి అధీనం చేయబడినది. ప్రయాణీకుల సౌకర్యం నిమిత్తము దేవస్థానం. శ్రీశైలం ప్రాజెక్టు అధికారులు మందులకొరకు వైద్యశాలకు చేస్తున్న ఆర్థిక సహాయం సరిగా వటములేదు. గవర్నర్ రాక సందర్భములో కొన్ని మందులను ఆస్పత్రిలో వుంచారని, అయన అక్కడినుండి వచ్చిన తర్వాత వాటిని వాపసు తీసుకోవటంకూడా జరిగినదని తెలుస్తున్నది ఆస్పత్రిని సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించవలసిందని చేసిన సూచనకు గవర్నరు అంగీకరించలేదట. దేవాలయ గెస్టహౌస్‌లో గవర్నర్ శ్రీసచార్ మరో అనుభవాన్ని పొందటం తటస్థించింది. దేవస్థానాధికారులచే యీ కాటేజ్ నిర్మింపబడుచున్నది. దీంలో పారిశుద్ధ్య యేర్పాట్లు లోపాలు అసంతృప్తి కలిగించే వాతావరణంలో మునిగి తేలుతున్న ఆ ప్రదేశాలను చూచి అయన ఎంతపట్ల తన అసంతృప్తిని ప్రకటించారు.

(ఎ.ఎస్.ఎస్)

శ్రీమతి రామారావుకు రు. 12 వేలు

రైల్వేమంత్రి గుర్తుస్మరణలు

షాన్ నవాజ్ ఖాన్ వెల్లడి

న్యూఢిల్లీ నవం 23

రైలులో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన చిత్రకారచయిత కోటంరాజు రామారావు సతీమణికి ప్రభుత్వం రు. 12 వేల నష్ట పరిహారాన్ని మంజూరు చేసిందని నేడులోకసభలో రైల్వేలఉపమంత్రి షానవాజ్ ఖాన్ తెలిపారు.

ఈమొత్తంలో రు. 10 వేలు లైఫ్ ఇన్యూరెన్స్ కార్పొరేషన్‌లో పెట్టుబడిగా పెట్టి శ్రీమతి రామారావుకు నెలకు రు. 50 చొప్పున కనీసం 15 సంవత్సరాలు ఇచ్చేట్టు మిగతాది ఆ తర్వాత చెల్లించేట్టు ఏర్పాట్లు చేయబడుతున్నాయని వీరు ప్రాతమూలకముగా ఇచ్చిన సమాధానములో పేర్కొన్నారు.

నేటి రాత్రి

హైదరాబాద్ మూవీస్ వారి:

పెళ్ళికాని పిల్లలు

(తెలుగు)

తా॥ జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, పాలె సాక్షి, రామకృష్ణ, జమున, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని, ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.

దర్శకత్వం:- సి. ఎస్. రావు

సంగీతం:- వేణు

సాగర్- హైదరాబాద్

నేడు 4 ఆటలు: 2-30, 6-00, 9-30.

చిత్రా- సికింద్రాబాద్

నేడు 2 ఆటలు: 6-00, 9-30.

సాగర్‌లో రేపటినుండి 3 ఆటలు.

శ్రీనివాస్ - వరంగల్

శ్రీ ప్రభాత్ - నిజామాబాద్

రామకృష్ణా పిక్చర్సు రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ విడుదల